
16వ పేజీలో...

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 08, ఫిబ్రవరి 2025 16 పేజీలు

# ఎల్ఐసీలో.. కేటుగాళ్లు




## నమ్మించి ముంచేస్తున్న ఏజెంట్లు

- అక్కడ లేదు ఇక్కడ లేదు ...
- రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తీరు
- ఫేక్ సర్టిఫికేట్లతో లక్షల్లో లూటీ
- నేర నిర్ధారణ అయినా కేసు పెట్టని వైనం
- భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ అధికారుల తీరుపై అనేక అనుమానాలు
- లోతుగా విచారణ చేస్తే వెలుగులోకి రానున్న మరిన్ని అక్రమాలు
- ఆలస్యంగా వెలుగుచూసిన ఆశ్చర్యకర సంఘటన

వివరాలు 2 లో..

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) బ్రాంచ్‌లో చోటుచేసుకున్న దోపిడి సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గత ఆరు నెలల క్రితం బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంకు చెందిన శ్రీరాములు అనే వ్యక్తి బ్రతికి ఉండగానే చనిపోయాడని ఆంధ్ర ప్రాంతం అయిన కుక్కునూరు మండలం పరిధి నుంచి మరణ ధృవీకరణ పత్రం సృష్టించి సంబంధిత నాగినేనిప్రోలు గ్రామానికి చెందిన ఛీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్, అసిస్టెంట్ ఏజెంట్ ఇరువురు పాలసీదారుడైన వ్యక్తి యొక్క కుటుంబసభ్యులతో కలిసి భద్రాచలం ఎల్ఐసీ కార్యాలయం నుంచి రూ.10లక్షలు మరణానంతరం వచ్చు ప్రీమియం నగదును పొందినట్లు ఫిర్యాదులు అందడంతో శాఖ మేనేజర్ గురువారం విచారణ చేపట్టి వాస్తవమేనని నిర్ధారించినట్లు సమాచారం. అయితే ఇంత భారీ స్థాయిలో ఏజెంట్లు నకిలీ సర్టిఫికేట్లను పుట్టించి సంస్థ నుంచి నగదును దోపిడి చేసిన వ్యక్తులపై చర్యల కొరకు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయకపోవడంతో అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ సంఘటన బయటకు పొక్కడంతో వేలాది మంది పాలసీదారులు బతుకున్న వారిని చనిపోయినట్లుగా నకిలీ ధృవపత్రాలు సృష్టించి నగదు లూటీ చేయడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



9 లో..

# నాణ్యతాపరమైన.. పురోగతి సాధించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- బోధన నాణ్యతపై హెడ్ మాస్టర్‌లు దృష్టి సారించాలి
- 10వ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి
- విద్యలో మనం సాధిస్తున్న విజయాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి 07ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన స్థాయిలలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో

# 'వార్త' సేవలు భేష్...

- వార్తలకే కాదు... సామాజిక సేవలోకూడా ముందంజ
- వార్తా పత్రిక ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్
- ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని


06వ పేజీలో...

## ఉద్యోగాలు ఇచ్చుడో... మేం సచ్చుడో...

### హెడ్డాఫీస్ ఎదుట డిపెండెంట్ల ధర్నా

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో తమ తండ్రులు పనులు చేసి వారికి అనారోగ్య సమస్యలు రావడంతో తమకు ఉద్యోగం ఇప్పించాలని కోరడంతో..


16వ పేజీలో...

# ఎల్ఐసీలో కేటుగాళ్ళు

**(మొదటి పేజీ తరువాయి..)**

గతంలో 2014వ సంవత్సరంలో సూర్యాపేట జిల్లా కోదాడ బ్రాంచ్‌లో ఇదే విధంగా బీకు నాయక్ అనే వ్యక్తి ఏకంగా 190 మంది పాలసీదారులను బ్రతికుండగానే చనిపోయినట్లుగానే నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించి రూ.3.14కోట్లు నగదును లూటీ చేసిన సంఘటన యావత్ భారతదేశాన్నే ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే దీనికి అప్పటి ప్రభుత్వం సీబీఐ ఇంక్వైరీ వేసి ఈ స్కామ్‌లో సంబంధం ఉన్న 9 మంది వ్యక్తులపై కేసులను నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా బోర్లం క్యాంపులో రామచందర్ అనే రైతును బ్రతికుండానే అతనికి తెలియకుండానే మరణధృవీకరణ పత్రం సృష్టించి భీమమొత్తాన్ని దోచేసిన ఏజెంట్లపై చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంత జరుగుతున్నా ... ఇటువంటి మోసపూరితమైన ఏజెంట్లను కఠినంగా శిక్షించడం కానీ, భీమా నగదును చెల్లించడంతో పాటించాల్సిన నియమ నిబంధనలను కఠినంగా పాటించకుండా యాజమాన్యమే సహకరిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-నేర నిర్ధారణ అయిన కేసు పెట్టని వైనం**

భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ పరిధిలో పనిచేస్తున్న ఛీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ( క్లియ) ఏజెంట్, అతని అసిస్టెంట్ ఇరువురు కలిసి పోలవరం ముంపు మండలాలలో నకిలీ మరణ ధృవీకరణ పత్రాలు సృష్టించి లక్షల రూపాయలు దోచేస్తున్నారని ఆరోపణలు నేపథ్యంలో గురువారం బ్రాంచ్ అధికారులు విచారణ చేపట్టడం జరిగింది. విచారణలో శ్రీరాములు అనే వ్యక్తి చనిపోయినట్లుగా మభ్యపెట్టి మరణ ధృవీకరణ పత్రం, నామిని అయిన తన భార్య ఐడీ ప్రూఫ్, బ్యాంకు అకౌంట్,భీమా క్లైమ్ పత్రాలను కార్యాలయంలో సమర్పించి రూ.10లక్షల నగదును దోచేసినట్లు సమాచారం. అయితే ఈ తతంగం అసలు పాలసీదారుడైన శ్రీరాములుకు తెలియదనేది నగ్నసత్యం. పాలసీదారుడి భార్యను మభ్యపెట్టి ఈ తతంగం అంతా క్లియ ఏజెంట్, అతని అసిస్టెంట్ నడిపించినట్లు సమాచారం. అయితే దోచుకున్న రూ.10లక్షల నగదులో రూ.5.5లక్షలు ఏజెంట్లు, రూ.3.5లక్షలు పాలసీదారుడి భార్యకు, మరొక రూ.లక్ష నగదు బ్రాంచ్‌లో పనిచేస్తున్న ఒక వ్యక్తికి, ఈ తతంగంలో పూర్తి సహకారం అందిస్తున్న మరొకరికి ముట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా ఎల్ఐసీలోని నిబంధనలను వక్రమార్గంలో వాడుకుని సంస్థ నగదును దోచేస్తున్న ఏజెంట్ కేటుగాళ్ళపై చర్యల కోసం ఇంత వరకు ఫిర్యాదు చేయకపోవడం స్థానిక బ్రాంచ్ మేనేజర్‌పై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

**-లోతుగా విచారణ చేస్తే వెలుగులోకి రానున్న మరిన్ని అక్రమాలు**

భద్రాచలం ఎల్ఐసీ కార్యాలయం నిత్యం అనేక ఆరోపణలకు నిలయంగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా ఎల్ఐసీ ప్రీమియం కడుతూ ప్రీమియం అనంతరం తన కుటుంబానికి మెచ్యూరిటీ నగదు అండగా ఉంటుందని, కాలానుగుణంలో తనకేమైనా జరిగిన, తన కుటుంబానికి ఆర్థిక పరమైన ఒక అండ ఉంటుందని నమ్మి పాలసీదారులు ఏజెంట్ల వ్యవస్థ ద్వారా నగదు చెల్లిస్తూ ఉంటారు. కానీ భద్రాచలం ఎల్ఐసీ కార్యాలయంలో తనకు అనుకూలమైన, వారిని ప్రసన్నం చేసుకునే వారికే అనుకూలంగా పనిచేస్తూ కొంతమంది ఏజెంట్లకే సహాయ సహకారాలు అందిస్తున్నారని, మరికొంతమందిని పట్టించుకోకుండా వ్యతిరేక భావనతో పనిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇదే బూర్గంపహాడ్ మండలంలో పాలసీదారులు బతికుండగానే నకిలీ ధృవీకరణ పత్రాలతో భీమా నగదును చెల్లించారు. కానీ ఇదే మండలం ఇదే గ్రామమైన సారపాకలో 2018లో గిడుతూరి నాగేశ్వరరావు అనే పాలసీదారుడు మరణించిన అనంతరం స్థానిక ఏజెంట్‌కు సమాచారం ఇచ్చి పూర్తి స్థాయిలో అవసరమైన డాక్యుమెంట్లు అన్ని సమర్పించినా నేటికి అట్టి కుటుంబానికి సమాధానం చెప్పకుండా కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారు. దీనిని ఎల్ఐసీ కార్యాలయంలో ఏ స్థాయిలో అధికారుల పనితీరు ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక సారపాక గ్రామంలో జరిగిన రూ.10లక్షల అక్రమ బదిలీ ఒకటే కాదని, గత ఐదు సంవత్సరాల నుంచి పూర్తి స్థాయిలో విచారణ చేస్తే అనేక అవినీతి పరమైన ఆర్థిక లావాదేవీలు బయట పడతాయని, దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని సంస్థ అభివృద్ధి కోరి పాలసీదారుల శ్రేయస్సే తమ శ్రేయస్సుగా భావించే నిజాయతీ గల అనేకమంది ఏజెంట్లు డిమాండ్ చేస్తున్నారు.

**-ఆలస్యంగా వెలుగుచూసిన ఆశ్చర్యకర సంఘటన**

భద్రాచలం ఎల్ఐసీ కార్యాలయంలో జరిగిన నకిలీ మరణ ధృవీకరణ పత్రాలతో నగదును లూటీ చేసిన వైనంపై నిజాయతీగా పనిచేస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు, పాలసీదారులు, ప్రజలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వ్యక్తి బతికుండగా ముడుపులకు ఆశపడి నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టిస్తున్న వైనంపై పూర్తి విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి నీచమైన కార్యక్రమాలకు పూనుకుంటున్న ఏజెంట్లపైన, సహకరిస్తున్న అధికారులపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎల్ఐసీ ఏజెంట్లు డిమాండ్ చేస్తున్నారు. భద్రాచలం ఎల్ఐసీలో ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటనపై తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించి ఏజెంట్ వ్యవస్థపై పడ్డ చెడ్డ పేరును తుడిచి వేయాలని బ్రాంచ్ మేనేజర్‌ను ఏజెంట్లు కోరుతున్నట్లు సమాచారం.

## దాతృత్వం చాటుకున్న సామాజిక కార్యకర్త

*నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త,:*

మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన షేక్ సిద్దయ్య అనే వృద్ధుడు ఆధార్ కార్డు లో వయస్సు తప్పిదం వల్ల పించను రావడం లేదు, ఉండటానికి ఇల్లు లేదు,ఆరోగ్యం సహకరించక అతని కుటుంబం కూలీకి వెళ్లే పరిస్థితి లో కూడా లేరు, ఒక పూట తిని మరో పూట పస్తులు ఉంటున్నారు, ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి, గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెల 2000 రుపాయలు ఇస్తున్నాడు, ఇప్పటి వరకు 72000,రూ ఇచ్చాడు, కొన్ని రోజుల క్రితం సిద్దయ్య కన్ను కనపడకుండ బాధపడుతుంటే సూర్యాపేట లో కన్ను



ఆపరేషన్ చేయించారు, వారికి పింఛన్ వచ్చే వరకు ప్రతి నెల 2000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా అందుకుంట అని హామీ ఇచ్చారు, దీంతో గ్రామంలో పలువురు అభినందించారు.

## వైభవంగా విజయ గణపతి దేవాలయం వార్షికోత్సవం

*కోదాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:*



పట్టణంలోని విజయ గణపతి దేవాలయం 20వ వార్షికోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం భక్తజన సమూహంతో కనుల పండువగ నిర్వహించారు. వేద పండితులు శుక్రవారం తెల్లవారుజామునుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిపి తిరొక్క పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా పట్టణ నలుమూలల నుండి తరలి వచ్చిన భక్తులు సిద్ధి బుద్ధి సమేత విజయ గణపతి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య, చలపతి శివ, ఒరుగంటి బ్రహ్మం, చలపాటి రామారావు, వంగవీటి లక్ష్మణ్ రావు, గోపారపు ఉపేందర్, మేకల నరేష్, తుంగతుర్తి శేషగిరిరావు, ఒరుగంటి నవీన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా పథకాల అమలు

*నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. రైతు భరోసా అమల్లో భాగంగా రెండు రోజులుగా రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. రేషన్ కార్డులు పంపిణీ, పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కొనసాగుతుందన్నారు. అర్హులందరికీ పథకాలు వర్తించేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే అర్హుల జాబితాలను ప్రకటించింది అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేయడం పట్ల హర్షం ప్రకటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎస్సీలకు ఇచ్చిన మాట నిలుపుకుందన్నారు. రాజకీయాలలో రిజర్వేషన్లు కూడా అమలయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేస్తుందన్నారు.

## నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

*కోదాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:*

నవోదయ విద్యాలయల్లో 9, 11 తరగతుల మిగులు సీట్ల ఖాళీల భర్తీకై ప్రవేశ పరీక్షను శనివారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, రీళీళీతీలీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

**రఘునాథపాలెం, ఫిబ్రవరి7 ప్రభాతవార్త**

చావుకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన రఘునాథపాలెం మండలం బూడిదంపాడు రైతు వేదిక సమీపంలో చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ కు చెందిన తేజావత్ విజయ్ (23) భూక్య వినోద్ (24) పేరేపల్లి సమీపంలోని ఓ గ్రామంలో చావు కోసం వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో బూడిదంపాడు రైతు వేదిక సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతులకు భార్య పిల్లలు ఉన్నారు. రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి యాక్సిడెంట్ యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను గవర్నమెంట్ హాస్పిటల్ లోని మార్చురీకి తరలించారు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడంతో పువాడ నగర్ గ్రామస్తులు కన్నీటి పర్వతమయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ సిద్దయ్య, మాజీ సర్పంచ్ రవికుమార్ మృతుల కుటుంబాలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు తెలిపారు.

## నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

*నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:*

వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసు కుంటున్నట్లు కోదాడ సబ్ డివిజన్ డిఈఈ దేవ బిక్షం,గ్రిడ్ డిఈ అభినయ్ తెలిపారు.శుక్రవారం మండలంలోని వేణుగోపాలపురం, చెన్న కేశవపురం, కరివిరాల, వెంకట్రామపురం, కాగిత రామ చంద్రపురం గ్రామాలలోమిషన్ భగీరథ ట్యాంక్ లను,మంచినీటి బోర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయలక్ష్మి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు విజయలక్ష్మి,అన్వర్, అనిల్,మిషన్ భగీరథ సిబ్బంది వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రారంభం కానున్న హరే రామ నామ సంకీర్తన

*మునగాల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో స్థానిక రామలింగేశ్వర ఆలయంలో 65 వార్షికోత్సవం పురస్కరించుకొని నేడు హరే రామ సంకీర్తన కార్యక్రమం కానున్నట్లు దేవస్థానం అధ్యక్షుడు తూముల వీరస్వామి కార్యదర్శి గంధం అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 72 గంటల పాటు ధారావాహికంగా అఖండ హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ పూజా కార్యక్రమంలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కాలమానిలు ఆవిష్కరణ

*చిట్యాల, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త :*

డీవైఎఫ్ఎ ఆధ్వర్యంలో రూపొందించిన మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కాలమానిలను చిట్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ ఆసంఘం ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు డీవైఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. పోలీస్ శాఖ సహకారంతో యువత, విద్యార్థులకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, కార్యదర్శి జిట్ట సురేష్, జిట్ట దినేష్, వెంకన్న, సాయి, గోపి, భరత్, వెంకటేష్, నాగరాజు, నవీన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాత రామా బాయి అంబేద్కర్ జయంతి

*మల్యాల, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి భీమ్రావు అంబేద్కర్ 127 వ జయంతి సందర్భంగా శుక్రవారం మల్యాల బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

# గడ్డి మందు కాటుకు మరో రైతు కుదేళ్లు

**గుర్తు తెలియని వ్యక్తులు కలిపినట్లు తెలిపిన అన్నదాత**

**లక్షకు పైగా నష్టం**

**వాటిలిందంటూ అన్నదాత ఆవేదన**

చంద్రుగొండ ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం గడ్డి మందు కాటుకు మరో రైతు కుదేళ్లు ఆయన ఘటన వెలుగులోనికి వచ్చింది వివరాల్లోనికి వెళ్తే చంద్రుగొండ





మండలం గుర్రాయి గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నరేందర్ రెడ్డి తనకు ఉన్న ఎకరం వరి పొలంలో రెండవ పంటగా వరి సాగు చెయ్యగా గత శనివారం పురుగుమందు పిచికారి చేసి వ్యక్తిగత పనిమీద చెన్నై ఊరు వెళ్ళగా మూడు రోజుల తర్వాత ఇంటి వద్ద నుండి పోలం ఎండి పోతున్నట్లు నరేందర్ రెడ్డి కి సమాచారం ఇవ్వడంతో అక్కడ తన పని ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చి ఎండిపోతున్న వరి పొలంను చూసి కన్నీటి పర్యంతమైనాడు వెంటనే పురుగు మందు దుకాణం వద్దకు వెళ్లి వరి పొలం ఎండిపోవుచున్నది అంటూ తెలపగా డీలర్ పొలం వద్దకు వచ్చి చూసి ఇది పురుగుమందు పిచికారి చేయటం వల్ల ఎండిపోవడం లేదు గడ్డి మందు పొలంలో కలిపినట్లు అనిపిస్తుందని తెలపడంతో ఆ దిశగా క్షుణ్ణంగా పరిశీలించిన కొందరు రైతులు గడ్డిమందే కలిసి ఉంటారని భావిస్తున్నారు అదునుగా మందు పిచికారి చేసిన రోజే... అదే అదునుగా మలుచుకున్న గుర్తు తెలియని వ్యక్తులు ఆరోజు రాత్రి బోరు నుండి నీరు పోస్తున్న వద్ద కలుపు మందు కలవడంతో వారి ఎండిపోయిందంటూ రైతు నరేందర్ రెడ్డి తో పాటు మరికొందరు రైతులు తెలిపారు ఈ ఘటన ఊరికి ఆనుకొని ఉన్న రోడ్డు వెంట వరి పొలంలో జరగడం చూస్తే దీనినీ కావాలనే పక్కా ప్లాన్ గా చేసినట్లు కనిపిస్తుందంటూ రైతులు కొందరు చెప్పుకొస్తున్నారు ఊరు నడి బొడ్డున జరిగిన ఈ ఘటన పై పోలీసులకు ఫిర్యాదు చేసినారా అన్న ప్రశ్నకు ఆ రైతు పోలీసులకు ఫిర్యాదు చేస్తే మరొక 10,000 రూపాయలు అదనంగా ఖర్చు తప్ప మరేమి లాభం లేదన్నారు అందుకు ఉదాహరణ గత నెల రోజుల క్రితమే ఇదే మండలం రావికంపాడు గ్రామానికి చెందిన కవులు రైతు నాలుగెకరాల మిర్చి తోటలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కలుపు మందు కొట్టడంతో నిలువునా ఎండిపోవడంతో పోలీసులకి అనుమాన వ్యక్తులతో పాటు కొందరు పేర్లును ప్రస్తావించిన పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి ఘటనలు మరల పునరావతం కావటం బాధాకరం అది నాకే జరగటం మరింత బాధగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేసినారు అక్కడ లక్షల రూపాయలు నష్టం జరిగితేనే పోలీసులు పట్టించుకోవడం లేదు మాలాంటివారు ఫిర్యాదు చేసిన ఉపయోగ లేదని పోలీసులకు ఫిర్యాదు చేయలేదని తెలిపారు ప్రభుత్వం ఇలాంటి ఘటనలు మండలంలో జరగకుండా ఉండాలంటే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.. అలా చర్యలు తీసుకోక పోతే మరికొందరు రైతులు ఇట్లాంటి ఘటనలతో నష్టపోవడం జరుగుతుందని తెలిపారు ఎవరో కానీ కావాలనే చేసినట్లు ఉంది..?మహిళ రైతు వెంకటరమణ మా ఇంటి ప్రక్కనే ఉన్న వరి పొలం పచ్చగా పెరుగుతున్న వరి పొలంలో ఎవరో కానీ గడ్డి మందు కలపడంతో వరి పొలం నిలువున ఎండిపోయినది అంటూ తెలిపారు ఎవరైనా పంట పొలాలపై ఇలాంటి ఘటనలు చేయడం దురదృష్టకరమన్నారు ఏమైనా పగలు పంతాలు ఉంటే ఈ తరహాగా పంటలు నాశనం చేయడం సరికాదన్నారు ఎండిన వరి పొలాన్ని చూస్తే ఎవరికైనా కన్నీళ్లు వస్తున్నాయని తెలిపారుఇదే విషయంపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారిని వివరణ కోరగా ఎండిపోయిన పంట పొలాన్ని మా సిబ్బంది పరిశీలించినరు వాస్తవానికి చూస్తే గడ్డి మందు కలపడం వల్లనే ఎండిపోయినట్లు తెలుస్తుంది అలా కాదని వరి పైన పిచికారి చేస్తే గట్లపై ఉన్న గడ్డితో పాటు ప్రక్క చేలల్లో కూడా ఎండిపోయే ప్రమాదం ఉంది అలా కాకుండా ఆ రైతు పోలము నుండి మరో రైతు పొలంలోకి నీరు పోయిన మడిలో కూడా పొలం ఎండిపోవడం చూస్తే గడ్డి మందు కలిపే ఉండొచ్చని తెలిపారు



# అంగరంగ వైభవంగా కుంబాభిషేక మహోత్సవాలు ప్రారంభం

కాళేశ్వరం, ఫిబ్రవరి 7 , ప్రభాతవార్త

కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో మహా కుంబాభిషేక మహోత్సవాలు రంగ రంగ వైభవంగా ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం కాళేశ్వర దేవస్థానంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యటించారు. 9వ తేదీన మహా కుంబాభిషేకం ముగింపు కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, రద్దీకి తగినట్లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం నుండి ప్రారంభమైన మహా పట్టాభిషేకం మహోత్సవాలు పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అరుదైన ఘట్టానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన మహా పట్టాభిషేకం, కుంభాభిషేక పూజా కార్యక్రమాలు 9వ తేదీ ముగింపు రోజున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో గోదావరి ఘాట్ వద్ద స్నాన ఘట్టాలు పరిశీలించిన కలెక్టర్, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన ఏర్పాట్లు:వాహన పార్కింగ్ భక్తుల వాహనాల గోదావరి ఘాట్ వద్దకు



వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి కేటాయించిన పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలకు వాహనాలను మళ్లించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలుపారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు 70 మంది పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక పరిశుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా పంచాయతి అధికారి, డివిజనల్ పంచాయతి అధికారి, ఎంపిడిఓ, ఎంపీవో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు 4 సెక్టార్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రెండు షిఫ్టుల్లో కార్యక్రమాలు చేపట్టేందుకు 4 మంది ఎంపీవోలు పర్యవేక్షణకు. నియమించామని తెలిపారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలు తరలింపుకు 2 ట్రాక్టర్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచినీటి సరఫరా: రెండు ట్యాంకర్ల ద్వారా ఆలయ పరిసర ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించామని, అలాగే ప్రధాన కూడళ్లల్లో మంచినీటి సరఫరా చేపట్టినట్లు తెలిపారు. ఆరోగ్య సేవలు:అత్యవసర వైద్య కేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రాథమిక చికిత్స కోసం అవసరమైన మందులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు మహదేవ పూర్ లోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో బెడ్లు కేటాయించినట్లు తెలిపారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని ఆదేశించారు. నిరంతర గస్తీ ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావులేకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నిర్దేశిత ప్రాంతం దాటి భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, గజ ఈతగాళ్ళు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. 9వ తేదీన ఆలయ ప్రధాన ద్వారం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. డిపిఓ నారాయణ రావు, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మహేష్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మల్హర్ మండలాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**ఎన్నికల హామీలు నెరవేరుస్తాం**

**మండల కాంగ్రెస్ నాయకులు**

మల్హర్ రావు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ దండు రమేష్ మరియు మండల సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ నిన్న మండల బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కిషన్ రావుపల్లె నుండి భూపాలపల్లి రహదారి నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని 10 సంవత్సరాలు అధికారంలో ఉండి పూర్తి చేయని రోడ్డు గురించి కేవలం 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించడం ఏంటని వారు ప్రశ్నించారు. గత పదేళ్ల మీ పార్టీ ప్రభుత్వంలో ఉండి మీరు మీ నాయకుడు మండలాని ఏమి అభివృద్ధి చేశారో వివరించాలని వారు అన్నారు. కేవలం ఐదు కోట్ల రూపాయలతో పూర్తయ్యే రోడ్డు అని మాట్లాడుతున్న నాయకులకు 10 సంవత్సరాలలో ఐదు కోట్లు ఎందుకు కేటాయించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని, మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో అప్పుల పాలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ,ఇటు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని వారు వివరించారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి మరియు మల్హర్ మండల అభివృద్ధి కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని మల్హర్ మండలాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని త్వరలోనే తాడిచర్ల భూపాలపల్లి రహదారి పూర్తి చేసి ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేరుస్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మీ నాయకుడు రెండు మూడు బ్రిడ్జిలు కట్టి అభివృద్ధి చేశాం అనుకోవడం మీ అవివేకానికి నిదర్శనమని,పదేళ్ల అధికారంలో ఉండి ఎవరి స్థాయిలో వాళ్ళు ఈ ప్రాంత ప్రజలను,ఈ ప్రాంత సహజ వనరులను దోసుకుని మీరు అభివృద్ధి చెందారే తప్ప ఈ ప్రాంత ప్రజలకు ఒరిగింది ఏమి లేదని దుయ్యబట్టారు. పదేళ్లు మీరు అధికారంలో ఉన్నప్పుడు గుర్తు రాని అభివృద్ధి, అధికారం చేయి జారాక గుర్తుకు వచ్చి రేపు స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి కాబట్టి మీ ఉనికి కాపాడుకోవాలి అని ప్రజలు మమ్ముల ఏడ మర్చిపోతారో అని రోడ్డెక్కి హడావిడి చేసినంత మాత్రాన ప్రజలు మిమ్మల్ని నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మల్క ప్రకాష్ రావు, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మండల రాహుల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం క్రాంతి, గ్రామ శాఖ అధ్యక్షులు కేసరవు చంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు, పెద్దతుండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, మాజీ వార్డు సభ్యులు సదానందం, ఆదవాల పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర రాజు ,మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య , మాజీ ఉపసర్పంచ్ ఆదవాల మహేష్, మాజీ వార్డ్ సభ్యులు మేనం సతీష్, ఆకుల శ్రీనివాస్ , బండారి నర్సింగరావు, రావుల ఆంజనేయులు, బీర్నేని దుర్గాప్రసాద్, బూడిది రాజసమయ్య, పులిగంటి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ పౌల్ట్రీ రైతులకు అవగాహన సదస్సు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని పశువైద్య, పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో శుక్రవారం కమర్షియల్ పౌల్ట్రీ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.కి కుమార్ మాట్లాడుతూ పక్క రాష్ట్రం మహారాష్ట్రంలో కోళ్ల ఫారాల్లో కోళ్లు చనిపోతున్నందున ఏవియన్ ఇన్ ఫ్లుయంజా బర్డ్ఫ్లూపై తీసుకోవాల్సిన జీవ రక్షణ బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.






## నలుగురు మావోయిస్టు మిలీషియా సభ్యులు పట్టివేత

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని తాలిపేరు డ్యాంపై చర్ల పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ సిబ్బంది సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించగా మావోయిస్టు పార్టీకు చెందిన నలుగురు మిలీషియా సభ్యులు పట్టుబడ్డారని చర్ల సీఐ రాజువర్మ శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పట్టుబడిన వ్యక్తులు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాకు చెందిన మావోయిస్టు వ్యవసాయ కమిటీ సభ్యుడు గట్టుపల్లి ఊర అలియాస్ సోమన్న, సుక్మా జిల్లాకు చెందిన జేగురగొండ ఏరియా కమిటీ సభ్యుడు మడకం ఊంగ, దంతెవాడ జిల్లాకు చెందిన జేగురకొండ ఏరియా కమిటీ సభ్యుడు కడితి లక్మే అలియాస్ మంజు, సుక్మా జిల్లాకు చెందిన సోడి సుక్కిలుగా గుర్తించడం జరిగిందని, వీరి వద్ద నుంచి పార్టీకు చెందిన 30 కరపత్రాలను స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు. ఇప్పటికే అనేకమంది నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు, సభ్యులు తమ పార్టీ ప్రజలలో ఆదరణ కోల్పోయిందని గ్రహించి ఈ సిద్ధాంతాలు విజయం సాధించలేవని తెలుసుకుని, ప్రశాంత జీవనం గడపాలని నిర్ణయించుకుని అనేకమంది పోలీసుల సమక్షంలో లొంగిపోతున్నారని, కావున మావోయిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలనుకునే వారు స్వచ్ఛందంగా కానీ, బంధుమిత్రుల ద్వారా గాని తమ దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో, లేదా జిల్లా పోలీసు ఉన్నతాధికారులను గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## చర్ల మండల కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం కుదునూరు గ్రామపంచాయతీ పరిధిలోని కుదునూరు, వీరాపురం గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన సిద్ది జ్ఞానరాజు, భాస్కరరావు, కొప్పుల నతానేలు, కాలమా వీర్రాజు, బొజ్జ పాండు, చిన్న దేవ, మడివి జోగా, మసకి గంగ, పోడియం మోర, వార్ర, ముద్ద, మడకం ఇద్దు, కోవాసి బుద్రలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిలకమర్రి మురళి, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోడె చలపతి, మహిళా అధ్యక్షురాలు పద్మ, కిసాన్ సెల్ అధ్యక్షులు ఇందల బుచ్చిబాబు, సీనియర్ నాయకులు ఇర్ప శ్రీనివాస్, మైపా జోగారావు, మేడి రమేష్, ఆవుల శ్రీనివాసరావు, అలవాల సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గడిదేసి విద్యాసాగర్, యలగొండ రాకేష్ బట్ట బాలకృష్ణ, చంటి, భాస్కర్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం ఛైర్మన్‌కు సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ గేటు వద్ద ఉన్న కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం అధ్యక్షురాలు జాస్తి గంగాభారతిని శుక్రవారం పట్టణ ప్రముఖులు ప్రముఖ సంఘ సేవకులు గాదె. మాధవరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి .. మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని వచ్చే మహాశివరాత్రి కార్యక్రమాలు చాలా చక్కగా నిర్వహించే విధంగా చేయాలని, అలాగే పదవీకాలంలో భక్తులకి సౌకర్యవంతంగా దర్శనం జరగాలని, అదేవిధంగా ఆలయ అభివృద్ధిలో ముందుండాలని ఇటువంటి అవకాశం రావడం చాలా అదృష్టం అని, అవకాశాన్ని సద్వినియోగ పరిచే విధంగా భక్తులకి ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు శివకోటి విశ్వనాథ శర్మ, మణికంఠ సాయి, శ్రీను, అటెండర్ రమణ, శారద, లక్ష్మమ్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటిడిఏ పీవో బి.రాహుల్‌ను కలిసిన పశుసఖిలు

భద్రాచలం, ప్రభాతవార్త :



ఐటిసి బంగారు భవిష్యత్ ప్రోగ్రాం ద్వారా జరుగుతున్న పశుసఖి అభివృద్ధి కార్యక్రమం గురించి ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, గిరిజన గ్రామాల నుండి 100 మంది మహిళలకు రెండు సార్లు గొర్రెలు, మేకలలో వచ్చే వ్యాధులకు వాక్సినేషన్, డేవార్మింగ్, నట్టల నివారణ మందులపై శిక్షణ ఇచ్చామని, ఈ శిక్షణలో గొర్రెలు, మేకలలో సీజనల్ వ్యాధులను నివారించడం, టీకాలు వేయడం, ప్రథమ చికిత్స చేయడం మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగిందని పీవోకు తెలియజేశారు. పశుపోషక రైతులకు సరైన గొర్రెలు,మేకలకు ఆహారం, పరిశుభ్రత, మరియు సకాలంలో టీకాలు వేయించడం వంటి అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పశుసఖిల కృషిని ప్రశంసిస్తూ, రోగనివారణ మరియు పశు యాజమాన్య పద్ధతుల నిర్వహణలో రైతులకు అవగాహన ఇవ్వడంలో తమ పని కొనసాగించమని ప్రోత్సహించారు. ప్రతి పశుసఖి స్వయం ఉపాధి కోసం ప్రయత్నిస్తూ, పశువైద్య శిబిరాలు మరియు అవగాహన కార్యక్రమాలలో సక్రియంగా పాల్గొనాలని హితవు ఇచ్చారు. ఈ సమావేశంలో ఐటీసీ పి.ఎస్.పి.డి. సీనియర్ మేనేజర్ చంగల్ రావు, ఐటిసి బంగారు భవిష్యత్ తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాశ్, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గీతా ప్రవల్లిక, ఎన్.జి.ఓ బృందం సభ్యులు సదయ్య, అజయ్, మరియు 17 మంది పశుసఖిలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై పెన్షనర్లకు అవగాహన

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :




భద్రాచలంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి కార్యాలయంలో హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు సైబర్ నేరాలు, వాటి నివారణ చర్యలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రాజెక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ... సైబర్ నేరాలు, వాటి రకాలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి చర్యలు, ఆన్‌లైన్ భద్రత కోసం ఉత్తమ పద్ధతులు, ఆర్థిక భద్రత, ఆన్లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టు మరియు ఆన్లైన్లో మోసానికి గురి అయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఎలా ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కేపస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, మాదిరెడ్డి రామ్మోహనరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ, ముత్తయ్య, పంపన సత్యనారాయణ, వీరభద్రరావు, ఐలయ్య, అక్కయ్య, దుర్గాప్రసాద్, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, బద్రీనాథ్, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కొత్తగూడెం అధ్యక్షుడు కోళ్ల నాగేశ్వరరావు, అల్లాడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్ దినోత్సవ వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెన్షనర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పెన్షనర్లకు సంబంధించిన నెలవారీ భత్యం రావటానికి విశేష కృషి సల్పి ప్రభుత్వాలను ఒప్పించి పెన్షన్ మంజూరు చేయించిన ఘనత డి.ఎస్.నఖారాకు దక్కుతుందని కొనియాడారు. అతనికి విశ్రాంత ఉద్యోగులు అందరూ వారి సేవలను గుర్తుచేసుకుని పెన్షన్ ర్స్ డే గా జరుపుకొని వారి సేవలను గుర్తుచేసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం సీనియర్ విశ్రాంత ఉద్యోగులైన 18 మందిని శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా విశ్రాంత ఉద్యోగులు సంఘం అధ్యక్షులు భూషణ్ రావు ముందుగా నకారా చిత్రపటానికి పూలమాలతో సత్కరించి సంఘం చేస్తున్న విశిష్ట సేవలు కంటి ఆపరేషన్స్ , అర్థో సేవలు, అన్నదానం, లైఫ్ సర్టిఫికెట్ కాంప్స్, పేదలకు ఆర్థిక సహాయం, మరియు ఇతర కార్యక్రమాల గురించి వివరించారు. వెంకన్న, సెక్రటరీ, హన్నుమత్ రావు, ఉన్నారు.

## ఫలించిన బజారు హమాలీల పోరాటం

### -సిఐటియు పోరాటంతో 25 శాతం పెరిగిన కూలి రేట్లు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలంకార్మిక జెండా అండతో మరోసారి కార్మికులు విజయం సాధించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ కూలి రేట్లు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సమ్మె బాట పట్టిన బజారు హమాలీలు విజయం సాధించి ప్రస్తుత కూలి పై 25 రేట్లను సాధించుకున్నారు. భద్రాచలం పట్టణంలోని బజారు హమాలీలు రెండు రోజుల పాటు సమ్మె బాటపట్టగా శుక్రవారం సిఐటియు నాయకత్వంలో వర్తక సంఘం చర్చలు జరిపి ప్రస్తుత రేట్లపై 25 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం.బి. నర్సారెడ్డి మాట్లాడుతూ కార్మికుల కష్టాలను అర్థం చేసుకున్న వర్తక సంఘం వ్యాపారులు సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి కూలి రేట్లు పెంచడం అభినందనీయమని అన్నారు. ఈ చర్చలలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొలగని బ్రహ్మాచారి, సిఐటియు నాయకులు బందారు శరత్, బాబు, నేకరికంటి నాగరాజు, స్వామ్, కామర్స్ బాధ్యులు సోమశేఖర్, దేవి ప్రసాద్, కంభంపాటి సురేష్, బచ్చు శ్రీనివాస్, చారు గుండ్ల శ్రీనివాస్, శ్రీను, కార్మికులు అంబటి అర్జున్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

చర్ల, ప్రభాతవార్త :



ఫిబ్రవరి 10 న జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవంను పురస్కరించుని చర్ల ఎంపీడీవో కే. ఈదయ్య అధ్యక్షతన ప్రోగ్రాం విజయవంతం కొరకు టాస్క్ ఫోర్స్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. 01 నుండి 19 సంవత్సరాల వయసు గల ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో వేసే అల్బెండజోల్ టాబ్లెట్ వేసుకునేలా చూడాలని, ప్రజల్లో ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించాలని, ప్రయివేటు స్కూల్ టీచర్స్ ,తల్లి తండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం అవుటకు సహకరించాలని చర్చించారు. అంగన్వాడీ ,ఆశ కార్యకర్తలు స్కూల్ కు, కాలేజ్ కు వెళ్ళలేని పిల్లలను గుర్తించి వాళ్లకు కూడా తప్పకుండా టాబ్లెట్ వెయ్యాలని తెలియజేశారు.అనంతరం అంగన్వాడీ టీచర్లకు ఈ ప్రోగ్రాం పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. శ్రీధర్, సత్యనారాయణ పురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యనయన, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ బాబురావు, సూపర్వైజర్ స్టాఫ్ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన

చర్ల, ప్రభాతవార్త :

భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ శివిర్ లో భాగంగా శుక్రవారం చర్ల మండలంలోని లక్ష్మీకాలనీలోని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్ల వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ .. టీబీ అత్యంత సామాన్యమైన వ్యాధి ఇది ఎవరికైనా రావచ్చునని, వారానికి మించి దగ్గు, జ్వరము, ఆయాసం వంటి లక్షణాలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు.క్షయ శరీరంలో ఏ భాగానికి అయినా రావచ్చునని, అందరికీ క్షయ మీద అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.క్షయ వ్యాధి వచ్చినట్లయితే ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని మందులు ఉచితంగా ప్రభుత్వ హాస్పిటల్లో లభిస్తాయని, మందులు వాడినట్లయితే క్షయ సంపూర్ణంగా వెళ్ళిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్ (ఎస్ కే డాక్టర్), డాక్టర్ లీలా కృష్ణ (మొబైల్ మెడికల్ యూనిట్), హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, స్వరూప రాణి, భార్గవి ఫార్మసిస్ట్ దుర్గ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆశ్రమ గురుకుల వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

పాల్వంచ, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

ఆశ్రమ గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డైనింగ్ హాల్, తరగతి గదులు, పరిసరాలు, మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. పరిశీలనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... డార్మెటరీ డోర్లు మరియు కిటికీలు, త్రాగునీటి సమస్యలు,



ఎలక్ట్రికల్ సమస్యలు పరిష్కరించడానికి తగిన ప్రణాళికల అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. డార్మెటరీ హాల్లో దోమలు రాకుండా జాలి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడ పై కంచ ఏర్పాటు చేయాలని దానికి అవసరమైన నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, నాణ్యత లేని పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. పాఠశాలలు మరియు వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు. నాణ్యమైన విద్య, మెనూ సక్రమంగా అందించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం అందరి బాధ్యత అని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోదించగలుగుతారని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, పాఠశాల హెడ్మాస్టర్ బద్రు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిస్పెన్సరీలో సమస్యలు పరిష్కరించాలి

రుద్రంపూర్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



డిస్పెన్సరీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జీయం శాలెం రాజుకు ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్తుపల్లిలోని డిస్పెన్సరిలో ఫార్మసిస్టును, ల్యాబ్ టెక్నీషియన్ అసిస్టెంట్‌ను, స్కావెంజర్లను నియమించాలన్నారు. అదేవిధంగా స్టాఫ్ నర్స్ లకు స్టాఫ్ రూమ్ ఏర్పాటు, డాక్టర్లకి వాష్ రూమ్లు ఏర్పాటు చేయాలన్నారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ లకు ఎక్స్టెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జిఎం ను కోరారు. స్పందించిన జిఎం శాలెం రాజు సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామన్నారు.

## విక్రమార్కను పరామర్శించిన వైస్ ప్రెసిడెంట్ రజాక్

రుద్రంపూర్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ , జే.వి.ఆర్.ఓసి , సత్తుపల్లిలో విధులు నిర్వహిస్తున్నబట్టి విక్రమార్క , హెడ్ ఓవర్ మెన్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకొని సత్తుపల్లిలోని తమ స్వగృహంలో కలిసి పరామర్శించిన కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రజాక్ ద్వారా విషయం తెలుసుకొని ఫోన్లో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి , నాయకులు మురళి , డేవిడ్ రాజు, ఈశ్వర్, రమకాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు .

## పెద్దమ్మతల్లి గుడి ప్రాంగణంలో శివాలయం విగ్రహ ప్రతిష్ట పూజలు

**- పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురంలోని కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ప్రతిష్ఠామూర్తులకు జలాధివాసము కార్యక్రమం చేపట్టిన సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపం, ప్రారంభోత్సవం చేసిన జీఎం

రుద్రంపూర్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లిలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపం, ప్రారంభోత్సవాలను ఏరియా జీఎం శాలెంరాజు నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు మట్టారాగమయి సలహా, సూచనలపై సత్తుపల్లి ఏరియాలోని అర్బన్ పార్క్ నందు వీధి కుక్కల బారి నుండి దుప్పులను రక్షించుట కొరకు, దుప్పుల సంరక్షణార్థం అర్బన్ పార్క్ చుట్టూ కోటి రూపాయల వ్యయంతో ఫెన్సింగ్ నిర్మాణ కార్యక్రమమునకు శంకుస్థాపన చేశారు. అనంతరం జేవిఆర్ ఓసిలో పది లక్షల వ్యయంతో నిర్మించిన డంపర్, డోజర్ వాహనాల బ్యాటరీ చార్జింగ్ రూమ్‌ను ప్రారంభించారు. అలాగే జేవిఆర్ డిస్పెన్సరీ నందు 35 లక్షల వ్యయంతో అధునాతనమైన నూతన డిజిటల్ ఎక్సరే మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరం లో జే.వి.ఆర్.ఓ.సి కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని అన్నారు. అలాగే సత్తుపల్లిలో పనిచేయుచున్న ఉద్యోగులు ఆర్థోపెడిక్ (ఎముకల) అనారోగ్య ఎక్సరే కోసం సత్తుపల్లి నుండి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌కు వెళ్ళుటకు ఇబ్బంది అవుతుందని వారి సౌకర్యార్థం ఈ అధునాతనమైన నూతన డిజిటల్ ఎక్సరే మిషన్‌ను జేవియర్ డిస్పెన్సరీలో ఏర్పాటు చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సత్తుపల్లి ఏరియా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహాలత, జె.వి.ఆర్.ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి శ్రీనివాస్, జేవిఆర్ ఓసి ఫిట్ సెక్రటరీలు నరసింహారావు, రామారావు, జే.వి.ఆర్. ఓసి సీనియర్ పిఓ దేవదాస్, సివిల్ సంబంధిత అధికారులు రవికుమార్, నవీన్, రవీందర్ మరియు ఇతర ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు

## గిరిజనులకు భూములు పంచిన నాయకుడు కాసాని

జూలూరుపాడు, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



గిరిజనులకు భూములు పంచిన నాయకుడు, నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప నేత కామ్రేడ్ కాసాని అయిలయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యాసా నరేష్ అన్నారు. శుక్రవారం నాడు జూలూరుపాడు సిపిఎం కార్యాలయం లో కామ్రేడ్ కాసాని అయిలయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ... జూలూరుపాడు మండలం లో సిపిఎం ఉద్యమ నిర్మాత కాసాని అన్నారు, మండలం లో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు, చొప్పకట్టల పోరాటం, కూలి రేట్ల పోరాటం, పోడు భూముల పోరాటం, రైతుల భూములకు పట్టాల కోసం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన మహా నాయకుడన్నారు, కాసాని స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు, గ్రామ గ్రామాన కాసాని సంస్మరణ సభలు, సుజాతనగర్ లో మార్చి2 వ తేదీన జరిగే సంస్మరణ సభ కు వేలాది మంది కాసాని అబిమానులు,ప్రజలు, పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి గడిదేసి కనక రత్నం తాటి పద్మ పద్దం సుగుణ భానోత్ ఈశ్వర్ శాఖా కార్యదర్శులు భోడ అభిమిత్ర బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## హోలీ వుడ్‌ను జయప్రదం చేయండి

**- అరోరా విద్యాసంస్థల చైర్మన్ హరిబాబు**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:




వచ్చే నెల 14వ తేదీన జరిగే హోలీ వుడ్‌ను జయప్రదం చేయాలని అరోరా విద్యా సంస్థల చైర్మన్ తాళ్లూరి హరిబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అరోరా కళాశాలలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండగలు మత సామరాస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, అందులో హోలికి ఒక ప్రత్యేకత ఉందని, కుల,మతాలకు అతీతంగా చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకుంటారన్నారు. పాశ్చాత్య సంస్కృతిలో పండగల విలువలను తెలియజేసే ఉదేశ్యంతో మెట్రో నగరాలకే పరిమితమైన హోలీ వుడ్ సెలబ్రేషన్స్ ను కొత్తగూడెం పట్టణంలో మొట్టమొదటి సారి ఏర్పాటు చేసిన ఏమ్.కె.ఏ సోషల్ మీడియా ప్రమోటర్ గణేష్‌ను అభినందించారు. హోలీవుడ్ కార్యక్రమానికి మావంతుగా పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్, గోగిళ్ళ గణేష్, బన్ను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు మాలోత్ సింధు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో రేపటి నుండి జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటిల్లో పాల్గొంటున్న మాలోత్ సింధు, కోచ్ మాలోత్ నరేష్‌లను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కౌన్సిల్ సభ్యులు, న్యూస్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# 'వార్తా' సేవలు భేష్...

**- వార్తలకే కాదు... సామాజిక సేవలోకూడా ముందంజ**

**- వార్తా పత్రిక ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్**

**- ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి**

**- హోరాహోరీగా తలపడిన క్రీడాకారులు**












కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త: ప్రస్తుత పోటీ ప్రపంచంలో పత్రికా రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకొని వార్తా సేకరణలో ముందంజలో ఉంటూ... వార్తా దినపత్రి క తనకంటూ ఒక సుస్థిర స్థానం ఏర్పర్చు కొని కొత్తగూ డెం నియోజక వర్గ ఎమ్మెల్యే కూనం నేని సాంబశి వరావు అన్నారు. వార్తా పత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో వార్తా కొత్తగూడెం స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాతో కలిసి ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి పోటీలను ప్రారంబించారు. తొలి బ్యాటింగ్ చేయడంతో అందరితో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీర దారుఢ్యంతో పాటు ఆరోగ్యానికి ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. వార్తల సేకరణకే కాకుండా సామాజిక సేవలో కూడా తన పాత్ర పోషిస్తోందని వార్తా పత్రికను ఆయన అభినందించారు. మంచి విలువలు కలిగిన వార్తల ను ప్రచురిస్తోం దని చెప్పారు. ఇన్ని సంవత్సరాల్లో ఎన్ని రాజకీయ ఒత్తిడులు వచ్చినా కానీ వాటన్నింటి ని అధిగమిం చి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకుందని అన్నారు. పత్రిక వార్షికోత్సవం సందర్భంగా మంచి ఉద్దేశంతో క్రికెట్ పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. క్రికెట్ పోటీల్లో పాల్గొనే జట్లు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని అన్నారు. అందరూ స్నేహపూర్వక వాతావరణంలో ఆటలు ఆడాలని చెప్పారు. క్రీడల ద్వారా టీముల మధ్య స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను తాను ప్రారంబించడం చాలా సంతోసంగా ఉందని చెప్పారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ... క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లను ఆయన అభినందించారు. వార్తా దినపత్రికను ప్రత్యేకంగా ప్రశంసించారు. పోటీలను ఏర్పాటు చేసిన స్టాఫ్ రిపోర్టర్ శంకర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వార్తా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన తొలిరోజు జరిగిన ఈ పోటీలు హోరాహోరీగా జరిగాయి. మొదటి మ్యాచ్‌లో సింగరేణి వర్సెస్ బిజినెస్ 11 జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ పోటీలో సింగరేణి జట్టు ఘన విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో అటవీ, విద్యుత్‌శాఖలు తలపడగా ఈ పోటీలో విద్యుత్‌శాఖ విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీఎస్ రావు పాల్గొని రెండవ మ్యాచ్‌ను ప్రారంభించారు. క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. క్రీడల వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. వార్తా పత్రిక ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది క్రీడా పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పత్రికా యూనియన్ల ప్రతినిధులు, వివిధ పత్రికల విలేఖరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## మారుపేరు, విజిలెన్స్ బాధితుల సమస్య ను పరిష్కరించండి

**- రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చొరవ చూపాలి**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్**

**- ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు వంగా వెంకట్**



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త: సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం గోలేటి నుంచి కొత్తగూడెం వరకు కొనసాగుతున్న పాదయాత్రకు గుర్తింపు సంఘం ఏఐటియుసి మద్దతు తెలుపుతుందని, వారి సమస్య పరిష్కారం త్వరలో జరిగే సిఅండ్ఎండి లెవెల్ మీటింగ్ లో ఏఐటియుసి డిమాండ్ చేస్తోందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు జరిగిన సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ బాధితులు తమ ఉద్యోగాలను వన్ టైం సెటిల్మెంట్ కింద పరిష్కరించాలని కోరుతూ గోలేటి నుంచి కొత్తగూడెం వరకు జరిగిన పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ బాధితులు గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం సమస్య పరిష్కారం కోసం చొరవ చూపకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఉద్యోగాలు రాక, డబ్బులు రాక, పెన్షన్లు రాక, బాధితుల కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో భూపాలపల్లి లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంతు రెడ్డి ఇట్టి సమస్యను అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇంత వరకు వారి సమస్యను పరిష్కరించడంలో వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వీరి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని, అందుకే 2023 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న అన్ని ఎమ్మెల్యే స్థానాల్లో బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు డి.శేషయ్య, వీరాస్వామి, శీజు రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో పనిచేస్తున్న బదిలీ వర్కర్,జనరల్ మజ్దూర్ కార్మికులకు శుభవార్త



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త: సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ... సింగరేణి పరిశ్రమలో బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ అనే డిజిగ్నేషన్ సింగరేణి పరిశ్రమ చరిత్రలో ఏళ్ల తరబడి సామాజిక అసమానతలకు గురవుతున్నారన్నారు. సామాజికంగా సమాజంలో యాజమాన్య ప్రతినిధులు ఏ జనరల్ మజ్దూర్ ఇటు రావయ్యా, ఆ మజ్దూర్ వాన్ని మంచినీళ్లు తెమ్మనవయ్యా అంటూ సింగరేణి కార్మికులను యాజమాన్య ప్రతినిధులు సంవత్సరాల తరబడి సమాజంలో ఇబ్బంది పెడుతున్నారని, కార్మిక బస్తీలలో కూడా తోటి కార్మికులతో అనేక అవస్థలు పడుతూ పిల్లలు చదువుకునే కార్పొరేట్ కాలేజీలలో సోషల్ స్టేటస్ పేరుతోటి తోటి కార్మికుని పిల్లలను అవమానపరుస్తున్నారన్నారు. సింగరేణి పర్యటనలో గుర్తించిన బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యుడు కొత్త కాపు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం జైసల్మార్ రాజస్థాన్ లో జరిగిన 2వ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారిలు పాల్గొన్నారు. సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య సుదీర్ఘంగా కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యంతో చర్చించి బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ వెంటనే రద్దు చేస్తూ పరిశ్రమల లో గౌరవప్రదమైన తోటి కార్మికులతో ఉండే విధంగా "జనరల్ అసిస్టెంట్ గా"మారుస్తూ ఒప్పందం జరిగిన అమలుపై జాప్యం చేస్తున్న కోల్ ఇండియా యాజమాన్య ప్రతినిధులతో మాట్లాడి అమలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరడం, వెంటనే స్పందించిన కోల్ ఇండియా యాజమాన్యం ప్రతినిధులు అమలు చేయుటకు ఆదేశాలు త్వరలోనే జారీ చేస్తామని తెలిపారు.

# వార్త కథనం పై ఎట్టకేలకు స్పందించిన అధికారులు

**స్మశాన డొంక స్థలాలపై కదిలిన యంత్రాంగం**

**నాలుగు ఎకరాలు కబ్జాకు గుర్రైనట్లు ప్రాథమిక అంచనా**

**ఆక్రమణలు గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ**



(మధిర ప్రభాతవార్త)

మధిర పట్టణంలో ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయానికి సమీపంలో ఉన్న హిందూ స్మశాన వాటిక పరిధిలో ఉన్న 10.2 ఎకరాల స్థలం ఆక్రమణ లపై ఎట్టకేలకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. సర్వే నెంబర్ 424 స్మశాన వాటిక స్థలం, దానికి అనుబంధంగా ఉన్న డొంక పై ప్రభాతవార్త ప్రచురించిన కథనంపై స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఆదేశాలతో హిందూ స్మశాన వాటిక స్థలంతో పాటు సమీపంలో ఉన్న డొంక దారి స్థలంపై 15 రోజుల క్రితం జిల్లా సర్వే అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ల సంయుక్త పర్యవేక్షణలో సర్వే నిర్వహించారు. గతంలో కూడా ఈ స్థలాలపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సర్వే చేసి 201516 లో హద్దులు నిర్ణయించి ఆక్రమణలు గుర్తించిన నివేదికల లతోపాటు, జిల్లా యంత్రాంగం వద్ద ఉన్న సర్వే రికార్డుల ఆధారంగా మరోమారు ఈ సర్వే ను పూర్తి చేశారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో పూర్తిస్థాయి నివేదికలను ఆక్రమణదారుల వివరాలను ఆక్రమణకు గురైన స్థలాల వివరాలను తయారుచేసిన అధికారులు డిప్యూటీ సీఎం ఆదేశాలతో కలెక్టర్కు అందజేశారు ఆయన సూచనల మేరకు ఆక్రమణదారులుగా గుర్తించిన 32 మంది కి నోటీసులను జారీ చేసే ప్రక్రియను శుక్రవారం రెవిన్యూ మున్సిపల్ యంత్రాంగం సంయుక్తంగా పంపిణీ చేశారు. డొంకస్థలంగా గుర్తించిన భూమిలో ఆక్రమణ/అనుభవంలో ఉన్నవారు 6881 స్వే.యార్డ్ ల భూమిలో ఓపెన్ ప్లాట్లుగా 2120 స్క్వేర్ యాడ్లు భూమి ఉంది. మిగిలిన దానిలో నారాయణ స్కూల్ భోనగిరి వనజ 2040 వాసిరెడ్డి అమూల్య(మిలీనియం స్కూల్) 705,వాసిరెడ్డి సతీష్ 270,చప్పిడి నాగమణి 450, షేక్ జాన్ బి 147, దొంతబోయిన పద్మ 300, మదుపల్లి నాగరాజు 310, గద్దల కృష్ణ 220, మొగిలి అలివేలు 144 సూర్యదేవర జయలక్ష్మి 150 పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ 25 స్క్వేర్ యార్డుల భూమిని ఆక్రమించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే స్మశాన వాటిక సంబంధించి 424 సర్వేలో..ఆక్రమణలు బోనగిరి వనజ(నారాయణ స్కూల్) 370, తుమ్మలపల్లి నాగేశ్వరరావు 300 అద్దంకి వీరయ్య 155, మల్లెల లక్ష్మి 150, తిరుపతి ఝాన్సీ 52, పొన్నం దానియేలు (చర్చి) 45, కేశవపట్నం వెంకటేశ్వర్లు 150 తిరునగరి పద్మావతి 50 అద్దంకి గోపి 100 కొల్లా శీను 798 ముంగి ఎల్లయ్య 200 ముంగి శీను 200 అద్దంకి వెంకటేశ్వర్లు 150 ముంగి చిన్నయ్య 100 అద్దంకి వెంకట రాములు 250, ముంగి వెంకయ్య 131, ముంగి బంగారు 76, పొన్నం దానియేలు 38, గుర్తు తెలియని వ్యక్తి 400, మల్లెల లక్ష్మీబాయమ్మ(బొట్టు మాంబ) 560, మొత్తం4275 స్క్వేర్ యాడ్ ల భూమి ని వారి ఆధీనంలో (ఆక్రమణ)లో ఉన్నట్లు అధికారులు తేల్చారు.ఆక్రమణదారుల్లో నారాయణ స్కూల్ భవనం, మిలీనియం స్కూల్ లో.. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు సతీష్ కు చెందిన స్థలంలో కొంత భాగం, బొట్టుమాంబ కు చెందిన స్థలంలో కొంత భాగం ఆక్రమణలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటితోపాటు బుడబుక్కల వారిగా పేర్కొంటున్న కొన్ని కుటుంబాలు పక్కా నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న స్థలం కూడా ఆక్రమణంలోనే ఉన్నట్లు తేల్చారు. 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలి: అధికారులు గుర్తించిన ఆక్రమణదారుల కు నోటీసులలో పేర్కొన్న విధంగా 15 రోజుల్లో వివరణ ఇవ్వాల్సి ఉంటుందని తాసిల్దార్ రాంబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలతో భూఆక్రమణల చట్టం సెక్షన్ 7 కింద ఈ నోటీసులను జారీ చేయడం జరిగిందని తెలిపారు. 15 రోజుల తర్వాత అందిన సమాధానాలను పరిశీలించి ఆ తర్వాత చట్ట పరిధిలో ఉన్న నిబంధనల మేరకు చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదని తాసిల్దారు వెల్లడించారు. సుమారు 15 ఏళ్లుగా హిందూ స్మశాన వాటిక స్థలం ఆక్రమణ లపై నెలకొన్న వివాదానికి ఎట్టకేలకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్న దిశగా స్వయంగా డిప్యూటీ సీఎం ఆదేశాలు ఇవ్వడం తదనుగుణంగా అధికార యంత్రాంగం సర్వే పూర్తి చేసి నివేదిక తో నోటీసులు జారీ చేయడం జరిగాయి. అంతిమంగా ఈ ఆక్రమణలపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే. కాగా మధిర పట్టణంలో ప్రభుత్వ స్థలాలు డొంకలు విలువైన స్థలాలు రికార్డులను తారుమారు చేసి పట్టణంలోని బడాబాబులుగా చలామణి అవుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ వెంచర్లను వేసి అమ్ముకున్నట్లు ఎన్నో ఏళ్లుగా ఫిర్యాదులు ఉన్న అధికారులు స్పందించని పరిస్థితి. ప్రస్తుతం ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వయంగా డిప్యూటీ సీఎం స్మశాన వాటిక స్థలంపై దృష్టి సారించడంతో పట్టణంలో అన్యాక్రాంతమైన అనేక ప్రభుత్వ స్థలాలు డొంక స్థలాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకుంటారు అన్న విషయమై ప్రజల్లో చర్చ జరుగుతుండగా, ఆక్రమణలు అన్యాక్రాంతాలతో సొమ్ము చేసుకున్న బడా బాబుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. మధిర పట్టణంలో విలువైన ప్రభుత్వ భూములు ఉండగా ఇవి రికార్డు పరంగా కనుమరుగు కావడం కోసమెరుపు.




## రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన పొంగులేటి.

**మృతురాలి కుటుంబానికి బరోసా.**

**మెరుగైన వైద్యానికి సిఫార్స్.**

బోనకల్:ప్రభాతవార్త,,



ఇటీవల బోనకల్లో జరిగినట్రాక్టర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ,క్షతగాత్రులను రెవిన్యూశాఖా, సమాచారశాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ముందుగా వరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాప, సానుభూతిని తెలిపారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయాలైన మరీదు ధనలక్ష్మి, మరీదు పద్మ, మరీదు శైలజ, పెద్దగౌండ్ల వెంకటరమణ, మోర్ల శైలజ, పసల త్రివేణి, గద్దె పుల్లమ్మలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్ర గాయాలైన వారు హైద్రాబాద్లో చికిత్స పొందుతుండడంతో వారికి మెరుగైన వైద్యం అందేలా వైద్యులతో మాట్లాడారు. గాయాలై వైద్యం చేయించుకున్న వారు సీఎం రిలీఫఫండ్కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మందుగా బోనకల కు చెందిన గుడూరు గోవిందమ్మ. వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి హాజరై పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీర్వదించారు. అనంతరం జర్నలిస్టు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు 1000 కోట్లు కేటాయించాలి

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు**

బోనకల్.ప్రభాతవార్త,,



భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడే సంక్షేమ బోర్డుకు బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలు కేటాయించాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోటరామాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్లు మండలంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రతి కార్మికుడు సంక్షేమ బోర్డులో 110 రూపాయలు కట్టి నమోదు చేసుకున్న ధనము నుండి 1000 కోట్ల రూపాయలను కాలేశ్వరం ప్రాజెక్టులకు తరలించారన్నారు. వాటిని మరలా సంక్షేమ బోర్డులో జమ చేయమని ఏఐటీయూసీగా తమ ఇన్నిసార్లు విజ్ఞప్తి చేసిన గత ప్రభుత్వ పెద్దలు పెడచెవున పెట్టారన్నారు. 1996వ సంవత్సరంలో అప్పటి ఏఐటీయూసీ నాయకులు కేంద్ర హోం శాఖ మంత్రి ఇంద్రజిప్త గుప్తా, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చతురానన్ మిశ్రా, పార్లమెంటు సభ్యులు గురుదాస్ దాస్ గుప్త, ల పోరాట ఫలితంగా భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. 1996లో పశ్చిమబెంగాల్, త్రిపుర , కేరళ, తమిళనాడు, రాష్ట్రాలలో అమల్లోకి రాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2009లో సంక్షేమ బోర్డు ఏర్పడిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు కార్మికుల సంక్షేమం కొరకు ఆ బోర్డు పనిచేస్తుందని ఇప్పటివరకు దాదాపు 18 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు అందులో సభ్యులుగా చేరారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనునిత్యం పోరాటాలు చేస్తున్నారని అందులో భాగంగానే మార్చి 1వ తేదీన ఖమ్మం నగరంలోని కొత్తగూడెం గ్రామంలో జరిగే తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి) నాలుగవ జిల్లా మహాసభలు జరగనున్నాయని వాటిని జయప్రదం చేయవలసిందిగా భవన నిర్మాణ కార్మికులను ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు యంగల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు .

## ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేయూ రిజిస్ట్రార్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం నూతనరిజిస్ట్రార్గా ఇటీవల అధికార బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆచార్య రామచంద్రం శుక్రవారం ఆర్ట్స్ కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలు కాలేజీలో నిర్వహించే కార్యక్రమాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ట్స్,సోషల్ సైన్స్ , కామర్స్ సైన్స్ విభాగాల అధిపతులు వారివారి విభాగాలలో ఉన్న సమస్యలను రిజిస్ట్రార్దృష్టికి తీసుకుపోయారు. అదేవిధంగా పార్ట్ టైం, కాంట్రాక్ట్ (ఒప్పంద) అధ్యాపకులు తమ సమస్యలను పరిష్కరించాలని, విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలలో నిర్వహించే డిపార్ట్మెంటల్ కమిటీలలో ఆర్ట్స్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను కూడా సభ్యులుగా చేర్చాలని విన్నవించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరజ్యోతి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించు కార్యక్రమాలను ముఖ్యంగా విద్యాబోధన, సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ, ఉద్యోగుల కొరత, తదితరాంశాలను రిజిస్ట్రార్ దృష్టికి తీసుకుపోయారు. రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం స్పందిస్తూ కళాశాలలో ఉన్న సమస్యలను తమ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తానని, తన పరిధిలోలేని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం ఎంబీఏ విభాగం ప్రాంగణంలో మొక్కలునాటారు. ఇటీవల పెద్దపల్లిలో నెహ్రూ యువకకేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. అనంతరం రిజిస్ట్రార్ను ఘనంగా సత్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ వివిధ విభాగాల అధ్యాపకులు, ఉన్నారు.

# శ్రీముత్యాలమ్మ వారికి 101 బిందెలతో గంగాస్నానం

**-గంగాజలాలు బిందెలతో దేవాలయానికి తీసుకువచ్చిన ఆడపడుచులు**





దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా జాతర 5వ రోజు శుక్రవారం అమ్మవారికి 101 బిందెలతో గంగాస్నానం క్రతువును నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసిన శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవాలు ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమై అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 11వ తేదీ వరకు 9 రోజుల పాటు జాతరను నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది. శుక్రవారం ఉదయం దుమ్ముగూడెం గ్రామంలోని ఆడపడుచులంతా పుణ్యస్నానాలు ఆచరించి గంగా జలాలను బిందెలతో దేవాలయానికి తీసుకుని వచ్చి దేవాలయ ప్రాంగణంలో అమ్మవారు వెలసి ఉన్న వేప, రాగిచెట్టు వద్ద జలాభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. దేవాలయానికి గంగాజలాలను తీసుకువచ్చిన ఆడపడుచులకు దేవస్థానం ఆధ్వర్యంలో ఆడపడుచులకు తాంబూలాలను అందించారు. శుక్రవారం ఉదయం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలు, ఉదయం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మండా రఘు కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అలంకరణలో తిరుపతి పట్టణానికి చెందిన గోవిందోల అమర్నాథ్, భాగ్యలక్ష్మి దంపతులు, వాళ్ల కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం భద్రాచలం పట్టణానికి చెందిన గోర్సా నాగరాజు, వాణి దంపతులు వారి కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. జాతర 5వ రోజు భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఉభయ రాష్ట్రాల్లో ప్రసిద్ధి గాంచిన తాడేపల్లిగూడెం కళాకారులచే గుడ్‌విల్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్‌నైట్ ప్రేక్షకులను అలరించింది. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తుల కొరకు త్రాగునీరు, మరుగుదొడ్లు, శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు, భద్రాచలం ఆర్టీసీ డిపో నుంచి బస్ సర్వీసులను దుమ్ముగూడెం మీదుగా భక్తుల సౌకర్యం ఆర్టీసీ నడుపుతుంది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం సబ్‌స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుమ్ముగూడెం సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు చేపట్టనుండడంతో శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీముత్యాలమ్మ వారికి భద్రాచలం దేవస్థానం ఈవో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి ఈవో రమాదేవికి ముత్యాలమ్మ అమ్మవారి కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికి దేవాలయంలోకి తోడ్కొని వెళ్లారు. అనంతరం ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. జాతర సందర్భంగా దేవాలయానికి వచ్చిన ఈవో రమాదేవికి కమిటీ సభ్యులు పసుపు, కుంకుమ, అమ్మవారి చీరను ఆమెకు అందజేశారు. ఇంత పెద్ద జాతర నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు దేవాలయ కమిటీ సభ్యులు, టీటీడీ హెచ్‌డీపీపీ పిలకా నాగేందర్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యులు సమయపాలన పాటించాలి

**రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించారు**

**ఐటీడీఏ పీవో రాహుల్**

బూర్గంపహాడ్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:



మారుమూల ప్రాంత పీహెచ్సీలలో పనిచేసే డాక్టర్లు సిబ్బంది సమయపాలన పాటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా పలకరించి వారికి వైద్య చికిత్సలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధి లోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ఓపి ,డెలివరీ, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం మార్పు వలన వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సౌకర్యం అందించాలని అన్నారు. పీహెచ్సీకి వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పీహెచ్ సి లోనే సరి అయిన వైద్యం అందించేలా చూడాలని ఆదేశించారు. రోగనిర్ధారణ పరీక్షల కొరకు బయట ల్యాబ్ లకు ఎవరిని రెఫర్ చేయకూడదని, రోగ నిర్ధారణ పరీక్షలు కూడా పి హెచ్ సి లోనే చేయాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళమని ఎవరిని ప్రోత్సహించకూడదని తెలిపారు .రోగుల పట్ల వైద్య సిబ్బంది దురుసుగా ప్రవర్తించకూడదని, గర్భిణీ స్త్రీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, సిజేరియన్ ఆపరేషన్ కాకుండా నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో పాము కాటు, కుక్క కాటు ఇతర జబ్బులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు బయట మందులు కొనుగోలు కొరకు ఎవరిని పంపకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చైతన్య, పీహెచ్సీ డాక్టర్లు సాహితి, మధుబాల,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచలంకరణ

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో రామయ్య తండ్రికి శుక్రవారం స్వర్ణకవచాలతో అలంకరణ చేశారు ముందుగా ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ అభిషేకం, ఆరాధన సేవా కాలం తదితర పూజాది కార్యక్రమాలు భక్తి ప్రవత్తుల తో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నిత్య కళ్యాణ తంతుని ఘనంగా ఆరంభించారు. బేడ మండపంలో కి నిత్య కళ్యాణమూర్తుని పల్లకిపై తీసుకొని వచ్చి సంప్రదాయ బద్దంగా కళ్యాణం నిర్వహించి భక్తులకు ప్రసాదాలను అందజేశారు.

## రమణియంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో శుక్ర వారం నిత్య కళ్యాణం రమణీయం గా కొనసాగింది. ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు అనంతరం ఆరాధన సేవా కాలం నిత్యబలిహరణ తదితర పూజారి కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణ ధారణ యోక్త్రా ధారణ గావించి నిత్య కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా బేడ మండపంలో నిర్వహించారు దీనిలో పదుల సంఖ్యలో దంపతులు పాల్గొని నిత్య కళ్యాణాన్ని జరిపించుకున్నారు. తదుపరి మూలవిరాట్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు లడ్డూ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.

## పంచాయతీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**-గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరావు డిమాండ్**

ములకలపల్లి, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీల్లో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో అనేక సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీకి వెంటనే నిధులు కేటాయించాలని, పంచాయతీల్లో జరిగిన గ్రామ సభల్లో ప్రకటించిన అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రాజనేని రాజు, సాయి కిరణ్, గౌరి లక్ష్మి, రావుల పుల్లయ్య, కాకర్ల సుధాకర్, భవాని, సమ్మక్క పాల్గొన్నారు.



# నాణ్యత పరమైన పురోగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**బోధన నాణ్యతపై హెడ్ మాస్టర్లు దృష్టి సారించాలి**

**10వ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**విద్యలో మనం సాధిస్తున్న విజయాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, ఫిబ్రవరి 07ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన స్థాయిలలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు విద్య అందుతుందన్న నమ్మకం తల్లిదండ్రులకు కల్పించాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన పద్ధతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పిల్లలకు పాఠ్యాంశం సులభంగా అర్థమయ్యేలా బోధన జరగాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు, సబ్జెక్టు బోధించే అంశంలో ఉపాధ్యాయుల దగ్గర ఏవైనా లోపాలు ఉన్నాయా గమనించి అవసరమైన సలహాలను టీచర్లకు హెడ్ మాస్టర్ లు సూచించాలన్నారు. మార్కులపై మాత్రమే కాకుండా పిల్లలకు ఎంత వరకు అర్థం అవుతుంది, చివరి బెంచ్ విద్యార్థికి కూడా సబ్జెక్టుపై ఆసక్తి కల్గించేలా చేయాలని, టీచర్లకు అవసరమైన గైడెన్స్, శిక్షణ అందించాలని అన్నారు. పాఠశాల తరగతి గదిలో పిల్లలతో ఇంటరాక్షన్ ఎక్కువ జరగాలని, పిల్లల ఏకాగ్రత పెంచేలా బోధన చేయాలని అన్నారు. కొంత వెనుకబడిన విద్యార్థులతో ప్రత్యేకంగా కూర్చుని మాట్లాడాలని అన్నారు. రాబోయే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టేలా తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.



ప్రతి అర్హతకు 10వ తరగతి మార్కులే ప్రధానమని, ఉద్యోగ ఇంటర్వ్యూకు వెళ్ళినప్పుడు 10వ తరగతి మార్కులను చూస్తారే గాని ధనిక, పేద వర్గాలని చ ా డ ం ని అన్నారు. మనమంతా ధృడ సంకల్పంతో, పట్టుదలతో పనిచేస్తే మన పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయే తరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగం వైభవానికి మనమంతా కలిసి పని చేయాలని, ఒకే రోజు అద్భుతమైన మార్పు సాధ్యం కాకపోయినా పాజిటివ్ డైరెక్షన్ వైపు మనం పని చేయడం ప్రారంభిస్తే కొన్ని సంవత్సరాల తర్వాత ప్రభుత్వ విద్యలో అద్భుతమైన మార్పులు వస్తాయని, విద్యతో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని కలెక్టర్ తెలిపారు. అమ్మా, నాన్నలతో పాటు పిల్లల భవిష్యత్తును మంచి మార్గంలో నడిపించే అవకాశం గురువుకి దొరుకుతుందని, విద్యార్థులు మంచి విద్యను అందించి వారి జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు పిల్లల కోసం పని చేస్తున్నామన్న బాధ్యతను దృష్టిలో ఉంచుకోవాలని, ఉపాధ్యాయుడిగా ఎంత మందిని పిల్లలను ప్రయోజకులుగా చేశామనేది ముఖ్యమని, మన వల్ల ఇంత మంది పిల్లలు ప్రయోజకులు అయ్యారంటే మనకు గర్వంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు ఉన్న ఆసక్తులను గమనించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలని, పరీక్షలపై విద్యార్థులకు ఉన్న భయాన్ని తొలగించి, నమ్మకంతో సునాయసంగా పరిక్షలు రాసేందుకు కృషి చేయాలని, విద్యార్థుల విద్యా స్థితి గతులను పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు సహకారం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఒక్క ఉ పా ధ్ యా య ు ల ం పంచసూత్రాలైన ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను సంప్రదించాలని, సరైన కారణాలు తెలుసుకొని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల కొంతమంది ప్రజలకు ఉన్న అపోహాలు తొలగించే దిశగా, విద్యా వ్యవస్థలో ప్రభుత్వం నూతనంగా కల్పిస్తున్న వసతులు, పాఠశాలలో మారుతున్న బోధన పద్ధతులు, వస్తున్న ఫలితాలపై ప్రచారం కల్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు, అలాగే మన విద్యార్థులు సాధించిన ఫలితాలు అందరికి, ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసే లాగా చేయాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్

**క్రీడా స్పూర్తితో ఉన్నతంగా ఎదగాలి**

**డిఎస్ఓ సునీల్‌రెడ్డి**

**మార్చ్ ఫాస్ట్, బెలూన్లు ఎగరేయడంతో సందడి**



ఖమ్మం, విద్యా విభాగం ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ 2025 ను పాఠశాల మైదానంలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. తొలుత పాఠశాల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా ముఖ్య అతిథి జిల్లా క్రీడా యువజన అధికారి తుంబూరు సునీల్ రెడ్డి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. క్రీడల లోగును డివైఎస్ ఓ సునీల్ రెడ్డి , పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య ఆవిష్కరించి బెలూన్లు ఎగరవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డి వై ఎస్ ఓ సునీల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను మానసికంగా, శారీరకంగా ధృడతరం చేయడానికి క్రీడా పోటీలు క్రీడా స్పూర్తిని నింపుతున్నాయన్నారు. పుస్తకాలతో బిజీ బిజీగా గడిపే విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించడానికి మరింత చురుకుగా చదువుల్లో ముందు ఉండడానికి క్రీడలు దోహద పడుతున్నాయన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక, సైన్స్ ఎక్స్పోలు, పర్వదినాల నిర్వహణ, వార్షికోత్సవాల నిర్వహణ, ఒలంపియాడ్లు తదితర అన్ని అంశాలలో తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్**



## రెవెన్యూ, ఇన్ వర్డ్ సెక్షన్లను పరిశీలించిన కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం లోని ఇన్వార్డ్ సెక్షన్ రెవెన్యూ సెక్షన్ ని సందర్శించి అక్కడ ఎంతమంది పనిచేస్తున్నారు ఎవరెవరు ఏ పని చేస్తున్నారు అనేది పరిశీలించారు. రెవెన్యూ సెక్షన్లో కౌంటర్ వద్ద ఇద్దరు ఉండడంతో ఒకరిని ఫీల్డ్ మీదకు వెళ్లాలని సూచించినట్లు తెలుస్తుంది. అలాగే ఇన్ వార్డు సెక్షన్లో ఎక్కువమంది ఉండడంతో వారిని కూడా ఇతర డ్యూటీలకు మళ్ళించే అవకాశం ఉంది. అక్కడ ఏ రిజిస్టర్ మైంటైన్ చేస్తున్నారు ఎవరెవరు కంప్లైంట్స్ రిసీవ్ చేసుకుంటున్నారు ఎవరు ఏ పని చేస్తున్నారు కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ను పరిశీలించారు.

## ముందస్తు ఎన్నికల వ్యూహ ప్రణాళిక సన్నద్ధం

**పోలీసులకు సవాల్‌గా మారకుండా రూట్ మ్యాప్**

**నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా అప్రమత్తంగా ఉండాలి**

**రాబోయే పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష**

**వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో వ్యూహాన్ని సన్నద్ధం చేసుకోవాలని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశించారు, శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన సమీక్షించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు మండల ప్రాదేశిక జిల్లా ప్రాదేశిక స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించుకోవడానికి ఇప్పటినుండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఈ ఎన్నికలకు ఎప్పుడు నోటిఫికేషన్ విడుదలైన ఎప్పుడు తేదీలు ఖరారైనముందే పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు, జిల్లా వ్యాప్తంగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయలన్నారు ఎన్నికల బందోబస్తు పోలీసులకు సవాలుగా మారకుండా ముందుగా పోలీసు అధికారులు బందోబస్తుకు అవసరమైన రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు, క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్లో పోలింగ్ బూతులు వద్ద పరిస్థితులు వనరులపై అధ్యయనం చేసుకొని వివరాలు సేకరించాలని సూచించారు, జిల్లాలో సాధారణ సమస్య ,అత్యంత సమస్యత్మక ,కేటగిరీల్లో పోలింగ్ బూతులను విభజించే మేరకు బందోబస్తు రూపొందించుకోవాలన్నారు, ఎన్నికల సందర్భంగా సంబంధిత నేరాల చరిత్ర ఉన్న రౌడీ షీటర్లు ఎన్నికల్లో శాంతి భద్రతలకు విగాథకలిగించే వారి జాబితాను ఇప్పుడు నుండి సిద్ధంచేయాలన్నారు, గత ఎన్నికల సందర్భంగా ఎవరెవరు పై ఎన్ని కేసులు ఉన్నాయనే వివరాలను పోలీస్ స్టేషన్ వారీగా సేకరించి పగడ్బందీగా ఉంచుకోవాలన్నారు, ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తద్వారా నిందితులకు శిక్ష పడే విధంగా బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎ నరేష్ కుమార్ పర్సనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ జీ ప్రసాద్ రావు ఏసీపీలు వెంకటేష్ పాల్గొన్నారు.




# కూలీ రేట్లు పెంచేలా అధికారులు చొరవ చూపాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు మధుసూదన్ రెడ్డి**

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 7.*

వ్యవసాయ కూలీ రేట్లు పెంచి వారి సమస్యను పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి అధికారులను కోరారు. గతంలో ఇచ్చిన రోజు వారి కూలీలో కోత విధించవద్దని ఏడూళ్ల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి తదితర గ్రామాల వ్యవసాయ కూలీలు కలిసి స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ఆందోళనకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం వ్యవసాయ కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రోజు కూలీ రేట్లు పెంచాలనే సమస్య పరిష్కరించే నేపథ్యంలో తాసిల్దార్



అద్దంకి నరేష్ కు ఆందోళనలో పాల్గొన్న కూలీలతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 300 రూపాయలు రైతులు చెల్లించే వారని, ఇప్పటి వరకు రైతులు కూలీలు సమన్వయంతో పని చేసుకునేవారని అన్నారు. వేరే గ్రామాల నుండి మరియు వలస ఆదివాసీలను పోటీగా తీసుకొని వచ్చి 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తామని అనడంతో స్థానిక వ్యవసాయ కూలీలల్లో తమ ఉపాధి పోతుందని ఆందోళన మొదలైందని అన్నారు. స్థిరస్తి లేక రెక్కల కష్టం తప్ప వేరే ఉపాధి లేని వ్యవసాయ కూలీలు ఈరోజు ఉన్న నిత్యవసర సరుకుల ధరల దృష్ట్యా 250 రూపాయలతో ఎలా బ్రతుకుతారని అయన ప్రశ్నించారు. ప్రభుత్వ జీవో ప్రకారమే వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 385 రూపాయలు చెల్లించాలని చెబుతుందన్నారు. వారు చెల్లిస్తున్న 300 రూపాయలు కూడా తక్కువే అయినప్పటికీ రాజీపడి వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నారని అన్నారు. అది కూడా తగ్గించి 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తామని అనడం సరి అయింది కాదన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోతే రైతులు గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వంపై పోరాడాలే కానీ వ్యవసాయ కూలీల వేతనాల్లో కోత పెట్టడం సరైనది కాదన్నారు. ఈ విషయం పై రైతులు పునరాలోచన చేయాలన్నారు. వ్యవసాయ కూలీల న్యాయమైన సమస్యను పరిష్కరించడానికి అధికారులు తమ వంతు చొరవ చూపాలని అయన కోరారు.

## సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా గిరిజన ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏస్వోటూ డి. శ్యాం సుందర్, ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, ఎస్టీలైజన్ ఆఫీసర్ ఇస్లావత్ సతీష్‌కుమార్, దశత్, కృష్ణ, హరిలాల్, జగన్, రామదాస్, నాగేందర్, కిరణ్, బాలాజీ, శ్రీహరినాయక్, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్లద్దాలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి వైద్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రామానుజవరం, విజయనగరం, బెస్తగూడెం, తిర్లాపురం గ్రామాల్లోని ప్రజలకు కంటి వైద్యపరీకలు నిర్వహించి కంటి ఆపరేషన్లు చేయించి ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యాం సుందర్, ఎంఎన్‌జీ ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేషన, సింగరేణి వైద్యులు డాక్టర్ శేషగిరిరావు, ప్రభుత్వ కంటి వైద్యులు జీ. సంజీవరావు, డీవైపీఎం అవినాస్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, మాజీ సర్పంచ్‌లు సతీష్, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన బాళమేళా బృందం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 07 :*

మణుగూరు మండలంలో ఎఫ్‌ఎల్‌ఎన్ బాళమేళా బృందం శుక్రవారం పర్యటించింది. ఈపర్యటనలో భాగంగా మండలంలోని తోగ్గూడెం ప్రభుత్వం ప్రాథమీక పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల నైపుణ్యాలను, అభ్యాసన ప్రతిభ, సృజనాత్మకత అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు మణుగూరు కో-ఎడ్యుకేషన్ స్కూల్ హెచ్‌ఎం జీ. నాగశ్రీ, బి,కిషోర్, లక్ష్మణ్, డి. రామారావు, సింగా రవిబాబు, శారద తదితరులు పాల్గొన్నారు.



## బహుమతులు అందించడం అభినందనీయం

**-తెలంగాణ రాష్ట్రహోటల్స్‌అసోషియేషన్ ఈసీ సభ్యులు లక్కం లక్ష్మీనారాయణ**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి07:*



మారుమూల ప్రాంతం మణుగూరులో ప్రత్యేకంగా రెస్టారెంట్ పెట్టి ప్రజలకు మంచి రుచికరమైన భోజనం అందజేస్తూ విగ్రాండ్ ఫ్యామిలి రెస్టారెంట్ ఆధ్వర్యంలో బంపర్ లక్కీ డ్రా పేరుతో ఖరీదైన బహుమతులు అందించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్రహోటల్స్ అసోషియేషన్ ఈసీ సభ్యులు, మణుగూరు వేణురెస్టారెంట్ యజమాని లక్కం లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన గురువారం రాత్రి మణుగూరు పట్టణంలోని విగ్రాండ్ ఫ్యామిలి రెస్టారెంట్ బంపర్ లక్కీ డ్రా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ముగ్గురు విజేతలకు ద్విచక్రవాహనాలు అందజేయడం పట్ల రెస్టారెంట్ యజమాని వందనపు శ్రీనివాసరావుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు రుచికరమైన భోజనం పెట్టి వారికి లక్కీ డ్రా ద్వారా విలువైన బహుమతులు కూడా ఇవ్వడం ఎంతో సంతోష కరమన్నారు. రాబోయ్యే రోజులు రెస్టారెంట్ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మర్చంట్ అసోషియేషన్ అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి. వెంకట్, మార్తి శ్రీనివాసరావు, షాబీర్‌పాష, వాసవిక్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, విగ్రాండ్ ఫ్యామిలి రెస్టారెంట్ యాజమాని వందనపు శ్రీనివాసరావు, మణుగూరు హోటల్స్ అషోషియేషన్ నాయకులు సామా వెంకటరెడ్డి(మౌనిక) వీరన్న, శీలం వీరహనుమాన్, మణికంఠ శ్రీను, శ్యామ్, కోటేశ్వరరావు, రామకృష్ణ, హోటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్‌వోగా తేజస్విని భాధ్యతలు

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 7*



మండల పరిధిలోని ఇ బయ్యారం అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా తేజస్విని శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్చార్జి ఎఫ్ ఆర్ వో గా మణుగూరు ఎఫ్ఆర్ఓ ఉపేంద్ర విధులు నిర్వహించారు. కొద్దిరోజులు సెలవు పై వెళ్లిన ఆమె మరలా తిరిగి ఇ బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## ఎకరాకు రూ 40 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

**ప్రతి భూ నిర్వాసితుడికి సింగరేణిలో ఉద్యోగం కల్పించాలి**

**భవిష్యత్ కు భద్రత లేకుండా భూములు ఇవ్వడం కుదరదు**

**మణుగూరు ఓసి విస్తరణ పై నిర్వాసితుల డిమాండ్స్**

*పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసి విస్తరణ కోసం సంస్థ తలపెట్టిన భూసేకరణ పై నిర్వాసిత రైతులు తమ గళం వినిపించారు. ఎకరా భూమికి రూ 40 లక్షల నష్ట పరిహారం, ప్రతి నిర్వాసితుడికి సింగరేణి సంస్థ లో ఉద్యోగ అవకాశం కల్పించాలి అంటూ నిర్వాసిత రైతులు భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ ముందు తమ డిమాండ్లను ఉంచారు మణుగూరు తాసిల్దార్ కార్యాలయంలో భూ నిర్వాసితులతో ఏర్పాటుచేసిన ఈ ప్రజాభిప్రాయ సేకరణలో భూములు కోల్పోతున్న తిర్లాపురం, రామానుజవరం పంచాయతీ ల మాజీ సర్పంచ్లు నిర్వాసితుల తరఫున ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. సుమారు 800 ఎకరాలు ప్రయివేట్ భూములు, 150 ఎకరాల అటవీ భూములు మణుగూరు ఓసి విస్తరణకోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. ఓసి విస్తరణ కోసం భూములు త్యాగం చేస్తున్న రైతుల భవిష్యత్ భద్రం గా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అందుకోసం స్పష్టమైన హామీ, అమలు చేసే విధి విధానాలు లిఖిత పూర్వకంగా ,చట్టబద్ధంగా ఉండాలని రామనుజవారం , తిర్లాపురం మాజీ సర్పంచులు సతీష్, పాయం కామరాజులు భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ ను డిమాండ్ చేశారు. ప్రధానంగా భూములు కోల్పోతున్న నిర్వాసితుల్లో గిరిజన గిరిజనేతర భేదం లేకుండా లేకుండా నిర్వాసితులకు కచ్చితంగా సింగరేణిలో ఉద్యోగం ఇవ్వాలన్నారు. 2003 భూ సేకరణ చట్టం పెస చట్టం కచ్చితంగా అమలు చేసి తీరాలని భూములు కోల్పోతున్న గిరిజన రైతులకు ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. రైతుల భవిష్యత్తును ధ్వంసం చేసే ఎటువంటి మోసపూరిత హామీలకు ఒప్పందాలకు నిర్వాసితులు లొంగేది లేదని వారు తమ విధానం స్పష్టం చేశారు. భూములు కొల్పుతున్న గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, నిర్వాసిత రైతుల పిల్లల విద్య ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్ కల్పించాలన్నారు. మితమైన పరిహారం, నిర్వాసిత కుటుంబాల భవిష్యత్ కు సరైన భరోసా అధికారుల నుంచి లభించక పోతే రైతుల తరపున గట్టి ఉద్యమం చేస్తామని మాజీ సర్పంచులు హెచ్చరిక చేశారు. రైతుల తో ముఖాముఖి నిర్వహించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, బ హూసేకరణ విభాగం సుమ రైతు డిమాండ్లను ప్రభుత్వం తో చర్చించి న్యాయ బద్దంగా పరిహారం అందించేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# మార్కెట్‌లో అవస్థలు పడుతున్న రైతులు

**-పంట పండించడం ఒక ఎత్తు అయితే విక్రయించడం మరో సవాలు**

**-ఈనామ్ లాట్ ఐడి కోసం రైతుల పడిగాపులు**



మహబూబాబాద్,ఫిబ్రవరి7,(ప్రభాతవార్త):

రైతులు ఆరుగాలం కష్టించి పంటను పండించిన తర్వాత ఆ పంటను విక్రయించాలంటే వారికి సవాలుగా మారుతుంది. మార్కెట్‌కు వచ్చిన మొదలు డబ్బులు చెతికందేవరకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తుంది. వివరాల్లోకి వెళితె శుక్రవారం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో రాత్రిపూట మార్కెట్‌కు రైతులు తమ సరుకులను తెచ్చి ఉదయం లాట్ ఐడి కోసం పడిగాపులు పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున క్యూ లైన్‌లో నిలబడితే 9గంటల వరకు లాట్ ఐడి వస్తుందని ఆ ఐడి ద్వారా వ్యాపారులు సరుకులను కొనుగోలు చేస్తారు. ఐడి లేకుండా అట్టి సరుకును వ్యాపారులు కొనుగోలు చేయరని రైతులు చెబుతున్నారు. లాట్ ఐడి కొరకు రెండు,మూడు గంటలు ఎండలో నిలబడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు వందల మంది రైతులు వచ్చే మార్కెట్‌లో ఆపరేటర్లు కేవలం ఇద్దరు మాత్రమే ఉండడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అంటున్నారు. ఈ సీజన్ కావడంతో రోజుకు వందలాది మిర్చి, పత్తి, ఇతర అవరాల బస్తాలు మార్కెట్‌కు వస్తున్నాయని దీంతో సరిపడా మార్కెట్ సిబ్బంది లేకపోవడంతో గంటలకొద్ది క్యూలైన్‌లో నిలబడాల్సి వస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో సిబ్బంది లేక అర్హత లేనివారు ఈనామ్ లాట్ ఇవ్వడం వల్ల కొన్ని తప్పిదాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై మార్కెట్ అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు నూతన ఉద్యోగులను నియమించి రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని, అలాగే పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఉపాధిహామీ పనులు, నర్సరీలపై ఏపీఓలు, సీఓలు, ఈసీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను నాణ్యతతో చేయించాలని, ఈనెల 15లోగా ప్రస్తుత ఆర్థికసంవత్సర ఉపాధిహామీ పనుల్లో వేగంపెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ వందరోజుల పనిదినాలతో ఉపాధిహామీ పనులు కల్పించాలన్నారు. జిల్లాలో ఈఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన పని రోజుల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. నర్సరీలలో విత్తనాలు నాటాలని, వాటికి నిత్యం నీటిని అందిస్తూ మొక్కలను పెంచాలని, రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని, వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న బోరు బావులు, కాక్‌పిట్స్, మురుగు కాలువల వ్యవస్థ, తదితరాలపై ఉపాధిహామీ పనులను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఏ వసంత, అడిషనల్ డీఆర్డీఏ చంద్రశేఖర్, టీఏలు, ఎఫ్ఏలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 30మంది సిబ్బందికి షోకాజ్ నోటీసుల జారీ

**- సమాయానికి అనుగుణంగా హాజరుకావాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రతీ ఉద్యోగి సమయపాలన తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో గల సమాచార పౌరసంబంధాలశాఖ, విద్యాశాఖ, ఉద్యాన వనశాఖ, పంచాయతీశాఖ, మత్స్యశాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమశాఖ, పట్టణ ప్రణాళికశాఖ, సహకార శాఖ, చేనేత జౌళిశాఖ, వైద్యారోగ్యశాఖ, వ్యవసాయశాఖ, ముఖ్యప్రణాళిక శాఖ, ఖజానాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, హాజరు రిజిస్టర్‌లలోని ఆయా శాఖల సిబ్బంది పేర్లను చదువుతూ వచ్చారా? లేదా? అని తెలుసుకున్నారు. మొత్తం ఎంత మంది సిబ్బంది..? అలాగే కార్యాలయానికి రాని వారి గురించి ఆరా తీశారు. ఈ నేపథ్యంలో సమయపాలనను తప్పనిసరిగా అనుసరించాలని, సిబ్బంది కదలికల రిజిస్టర్‌ను నిర్వహించాలని, హాజరు రిజిస్టర్‌లను సక్రమంగా అమలు చేయాలని, సెలవు లేఖ ఖచ్చితంగా ఇవ్వాలని, సమయానికి కార్యాలయానికి వచ్చి హాజరు రిజిస్టర్‌లలో మొదట సంతకం చేయాలని, నిబద్ధత, అంకితభావంతో బాధ్యతాయుతంగా మెలగాలని, కార్యాలయాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. అదే విధంగా సమాచారం లేకుండా, సమయపాలన పాటించకుండా ఆయా శాఖల నుంచి మొత్తం 30మంది గైర్హాజరు అయ్యారని, కార్యాలయానికి రాని వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పిల్లల మానసిక ఉల్లాసం కోసం ఆటల పోటీలు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ హర్షిత పాఠశాల యాజమాన్యం సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ మధురిమ, హాజరై ఆటల పోటీలు ప్రారంభించి విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కాంతారావు, సూపర్‌వైజర్ రమా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# బాలవికాస సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

సంగెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



బాలవికాస సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కొనియాడారు. సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో స్థానిక గ్రామప్రజల సహకారంతో బాలవికాస ఆధ్వర్యంలో నిర్మించిన వెయ్యిలీటర్ల కెపాజిటీ గల మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం రోజున ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలవికాస కేంద్ర సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని గత 47 సంవత్సరాల నుండి బాలవికాస సంస్థ సమాజాభివృద్ధిలో పాల్గొంటూ నాలుగు రాష్ట్రాల్లో విస్తరించడం హర్షించదగ్గ విషయమని వారి సేవలు యావత్ దేశానికే మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేద వర్గాలకు చెందిన కుటుంబాలను చేరదీసి వారు జీవన మనుగడకు దోహదపడుతూ ఆదర్శంగా నిలువాలని ఆయన బాలవికాస యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. బాలవికాస కేంద్రం వారు చేపడుతున్న అభివృద్ధి సేవా కార్యక్రమాలకు ప్రజలు చేయూతనివ్వాలని, వారి సేవలను పల్లె, పట్టణ వాసులు సద్వినియోగం చేసుకున్నప్పుడే బాలవికాస సంస్థ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వస్తుందని ఆయన తెలిపారు. 1994 నుండి గత ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి తెలంగాణ రాష్ట్రం వరకు మూడు లక్షల మహిళా సంఘాలకు చిన్న కుటీర పరిశ్రమలకు ఆర్థిక సహకారం అందించిన ఘనత బాలవికాస కేంద్రానికే దక్కుతుందని, అంతేగాక వ్యవసాయ రంగంలో రైతులు అధిక దిగుబడులు సాధించడానికి బాలవికాస సంస్థ కీలకమైన సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. బాలవికాస సంస్థ సమాజానికి అన్ని రంగాల్లో సామాజిక స్పృహతో కులమతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంస్థ నిర్వాహకుల కృషి వెలకట్టలేనిదని ఆయన వారిని అభినందించారు. పరకాల నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని బాలవికాస నిర్వాహకులతో గత సంవత్సరాల నుండి వ్యక్తిగత అనుబంధం ఉందని సంస్థకు నా సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఆయన అన్నారు. తీగరాజుపల్లి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ఉండేవారు కూడా నీటిని సద్వినియోగం చేసుకోవడానికి మెంబర్‌షిప్ పొంది శుద్ధికరమైన మంచినీటిని వాడుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డిశౌరెడ్డి, ప్రోగ్రాం మేనేజర్ ఎ.మధుసూదన్‌రెడ్డి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఏరువ బాలమోహన్‌రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ బి.కిషన్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, గ్రామ వాటర్ ప్లాంట్ కమిటీ అధ్యక్షుడు సొలగూడి ప్రమోద్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు జనగాం రమేష్, చాడ కొమురారెడ్డి, గీసుగొండ మండల మాజీ ఎంపిపి బొమ్మగాని సౌజన్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కందికొండ వెంకన్న, జిల్లా పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు కరుజుగుత్త రమాదేవి, మండల పార్టీ నాయకులు మేడుపల్లి రమేష్, విలసాగరపు వెంకటేశ్వర్లు, నాంపల్లి రాంబాబు, సొసైటి డైరెక్టర్లు సొలగూడి భాస్కర్, వేల్పుల కుమారస్వామియాదవ్, నాయకులు ఇటుకాల వీరయ్య, కే.పెద్దగోపాల్‌రావు, ఇటుకాల సుమన్, సొలగూడి ప్రవీణ్, గుండ నాగమురళి, బత్తుల బక్కయ్య, బానోతు మోహన్‌నాయక్, స్థానిక నాయకులు రంగరాజు శ్యాంసుందర్, కరుజుగుత్త చిన్నగోపాల్, రంగరాజు మహేష్‌చంద్ర(సన్ని) తదితర నాయకులు పాల్గొన్నారు.



## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:





అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రం దమ్మపేటలో జీడిగింజల గోడౌన్ సెంటర్‌లో న్యాయవాదులు తిర్నాటి సంజయ్ కుమార్, లక్కినేని నరేంద్రలు ఏర్పాటు చేసిన అడ్వకేట్ లీగల్ కన్సల్టెన్సీ ఆఫీస్‌ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. పట్వారిగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి, వేదమాత శ్రీ గాయత్రీ అమ్మవారు, విశ్వకర్మ భగవానుడు, నవగ్రహ, సుబ్రహ్మణ్య, దుర్గాదేవి, ద్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న జారె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నంశెట్టి అప్పారావు నూతన గృహ ప్రవేశ వేడుకలో ఆయన పాల్గొన్నారు. మందలపల్లి గ్రామంలో తనగాల వారి తిరుపతిరావు-పద్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్-మాధవిల వివాహ వేడుకలో పాల్గొన్న జారె నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

దమ్మపేట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించి కూలీలందరికి రూ.12వేల జీవన భృతి ఇవ్వాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు ప్రారంభమౌతున్నాయని అయితే పని ప్రదేశాలలో ఉపాధిహామీ కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పనులకు వచ్చేవారు ఎక్కువగా వ్యవసాయ కార్మికులేనని ఎండాకాలంలో వ్యవసాయ పనులు లేనందున పనులు దొరకనందున పేద ప్రజలు ఉపాధిహామీని నమ్ముకొని జీవిస్తున్నారని అన్నారు. అయితే పనిప్రదేశంలో మంచినీరు, నీడ, మెడికల్ కిట్‌లు, పనికి అవసరమైన పనిముట్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించలేందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉపాధిహామీ పని దినాలు 200ల రోజులు కల్పించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజుకూలి రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఉపాధి హామీ పనులకు కేటాయించిన నిధులను ఉపాధి పనులకే ఖర్చు చేయాలని వారం వారం డబ్బులు చెల్లించాలని, పాత బకాయిలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, జిల్లా నాయకులు బొర్రా వెంకన్న, దాసరి సాయి, వెంకటేశ్వరావు, తెల్లం రాజులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజల్లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నిత్యం ప్రజల్లో ఉంటూ పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. శుక్రవారం మండలంలోని గుత్తవారిగూడెం గ్రామంలో మల్లాది దుర్గయ్య మనవడు వంశీ వివాహ వేడుకలో పాల్గొన్న మెచ్చా నవ దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్వారిగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి, వేదమాత గాయత్రీ అమ్మవారు, విశ్వకర్మ భగవానుడు, నవగ్రహ సుబ్రహ్మణ్య, దుర్గాదేవి, ద్వజస్తంభ ప్రతిష్ఠ మహత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మెచ్చాను శాలువాతో సత్కరించారు. అనంతరం మెచ్చా అన్నదాన



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, అంకత ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ రూప్‌సింగ్, చక్రధర్‌రావు, చంద్రశేఖర్‌రావు, రెడ్డిమళ్ళ నాగయ్య, యాట్ల నాగేంద్ర, తట్టుకోళ్ళ సత్తిబాబు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

దమ్మపేట,ఏజెన్సీ,డిసెంబర్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



:మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి,వేద మాత, శ్రీ గాయత్రి అమ్మవారు,సృష్టికర్త విరాట్ విశ్వకర్మ భగవానుడు నవగ్రహ సుబ్రహ్మణ్య, దుర్గాదేవి, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.తదనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.దారా యుగంధర్, అంకత ఉమామహేశ్వరరావు, రూప్ సింగ్, చక్రధర్ రావు, చంద్రశేఖర్ రావు,రెడ్డి మళ్ళ నాగయ్య, యాట్ల వెంకమ్మ,నాగేంద్ర,తట్టుకోళ్ల సత్తి బాబు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య నివారణకు ప్రత్యేక ప్రణాళిక

కల్లూరు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఉమ్మడి జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ సమీక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల పరిధిలోని రాబోయే వేసవిలో మంచినీటి సమస్య లేకుండా తట్టుకునేందుకు ప్రత్యేక ప్రణాళికను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి నీటి సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని ఈ సమీక్షలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సదాశివకుమార్, ఈఈ వాణిశ్రీ, డిఇలు, ఎఈలు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.






## 10న నులిపురుగు నివారణ దినం

కల్లూరు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



ఈ నెల 10వ తేదీ సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో, కళాశాలలో, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న 1 నుంచి 19 సంవత్సరాలు వయసు కలిగిన పిల్లలకు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ఇస్తున్నట్లు వైద్యులు నవ్యకాంత్ తెలిపారు. రక్తహీనత తగ్గి పోషణ మెరుగ ఎవుతుందని, మెరుగైన మానసిక అభివృద్ధి, శరీరాభివృద్ధి, చురుకుదనం, ప్రకాశవంతమైన భవిష్యత్తు అందించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడుతాయని సూచించారు. సోమవారం జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న మట్టా దయానంద్


కల్లూరు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



కల్లూరు పట్టణం కప్పలబంధం రోడ్డుకు చెందిన పున్నం కృష్ణ కుమార్తె రాధిక, రామారావు నూతన గృహ ప్రవేశ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, యాసా శ్రీకాంత్, యువజన సంఘం అధ్యక్షుడు ఆళ్ళకుంట నరసింహారావు, సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సాక్షిగా ఆదర్శ వివాహం

పెనుబల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



మండల పరిధిలోని టేకులపల్లిలో శుక్రవారం వరుడు బీరవల్లి ప్రశాంత్, వధువు నాగజ్యోతి దంపతుల ఆదర్శ వివాహం జరిగింది. వివాహ కర్తలు పత్తిపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ కొచ్చర్ల శ్రీనివాసరావు, మీసాల రామచంద్రరావు (అడ్వకేట్), మేకతొట్టి కాంతయ్య తదితరులు రాజ్యాంగంపై ప్రమాణం చేయించి అంబేద్కర్ ఫొటోకి పూలదండ వేయించి, మతాలకు, సాంప్రదాయాలకు అతీతంగా వధూవరులకు దండలు మార్పించి నిరాడంబరంగా స్టేజ్ మ్యారేజ్ చేయించారు.వధూవరులిద్దరు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వారు కావడం గమనార్హం. వివాహానికి వందల సంఖ్యలో బంధుమిత్రులు, గ్రామస్థులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.




# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



వైరా,ఫిబ్రవరి07,ప్రభాతవార్త:

వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాదిగలు మాదిగ ఉపకులాల 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి తెరతీసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ సందర్భంగా వైరా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు మురళి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు, స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎస్సీ మాదిగలు మాదిగ ఉప కులాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి మాదిగ ఉపకులాల ఎస్సీ వర్గీకరణ దేశంలో ఏ రాష్ట్రం అమలుపరచని విధంగా ఈ రోజు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంతి మల్లు భట్టివిక్రమార్క ఆధ్వర్యంలో ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి మా దగ్గర మాదిగ ఉప కులాల చిరకాల కలను సహకారం చేసినందుకు ఈ రాష్ట్రంలో గత పదేళ్ళు పరిపాలించిన టిఆర్ఎస్ మాదిగల పూర్తిగా నిర్లక్ష్యం చేసే కాలయాపన చేసి మాదిగలను మాదిగ ఉపకులాలను చిన్న చూపు చూసింది. కాని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును వెంటనే అసెంబ్లీలో ప్రవేశపెడతాయని స్వాగతించి ఈనాడు ఆరు నెలల వ్యవధిలోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టి మాదిగల అభ్యున్నతి కోసం కృషి చేసింది. కాంగ్రెస్ పార్టీ అని మున్ముందు కూడా మాదిగలను మాదిగ ఉప కులాలను వారి ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగం లాంటి ప్రతి విషయానికి సహకరిస్తుందని ఇది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఈ సందర్భంగా కొనియాడారు.

## ఘనంగా ఎస్ ఆర్ డిజి పాఠశాలలో కళా ప్రదర్శన



భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ఘనంగా కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాఠశాల డీజీఎం లక్ష్మణరావు ఏ శశిధర్ హాజరయ్యారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎస్ఆర్ విద్యాసంస్థలు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలలో తమ సంస్థలు స్థాపించి ముందుకెళ్తున్నాయని తెలియజేశారు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయటంలో భాగంగా కళా ప్రదర్శనను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు విద్యార్థులు ప్రదర్శించిన రామాయణం ప్రదర్శనను కన్నుల పండువగా ప్రేక్షకులు వీక్షించారు.

## గౌడ సంఘం నమోదుకు శ్రీకారం చుట్టిన పెద్దగౌడ్: డాక్టర్ కేసగాని రాజశేఖర్

వైరా,ఫిబ్రవరి07,ప్రభాతవార్త:



మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో తరతరాలుగా డాక్టర్ కేసగాని రాజశేఖర్‌గౌడ్ కుటుంబం పెద్ద గౌడ్‌గా ఉంటూ గౌడ కుటుంబాలన్ని ఒకటిగా ఉండాలన్న ఉద్దేశ్యంతో శుక్రవారం గ్రామంలో గౌడ ఆతీనమయ సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో సభ్యత్వ గౌౌడ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న గౌడ కఉటుంబాలకు రావాల్సిన రాయితీలు వెంటనే కోరారు. పాలడుగులో ప్రారంభమైన సభ్యత్వ నమోదు జిల్లాలో ఉన్న గౌడ కులస్థులందరూ సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎక్సైజ్ ఆఫీసర్‌నస మేడిపల్లి సాయిరాం, నల్లాల రతన్‌ప్రసాద్‌లు హాజరై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు కోసూరి పెద్ద వెంకయ్య, చిన్న వెంకయ్య, పొట్టపల్లి శ్రీనివాసరావు, కేసగాని నర్సింహారావు, కేసగాని చంద్రశేఖర్, కోసూరి కృష్ణ, గోపాలకృష్ణ, రామకృష్ణ, వెంకటరమణ, వడ్డెబోయిన శ్రీను, ప్రసాద్, తోట ప్రభాకర్, చలపతి, వెంకటేశ్వరరావు, వెంకన్న, సురేష్, చిన్న ఆగయ్య, గోవిందరావు, కోసూరి చిన్న కృష్ణ, కోసూరి సాయిలు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ఇల్లందు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:




సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె. యాకుబ్ షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16న కొత్తగూడెంలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆయన కార్మికులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడిచినప్పటికి పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచలేదన్నారు. గత ప్రభుత్వం మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను, కార్మికులను విభజించి వంచించారని ఆరోపించారు. కోర్టు తీర్పునుసరించి తక్షణమే వేతనాల్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కొత్తగూడెంలో జరుగు జిల్లా మహాసభలకు అన్ని వర్గాల కార్మిక శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, మాట్ల శ్రీను, వెంకటేశ్వర్లు, కుమార్, భూలక్ష్మి, సంధ్య, భాగ్యమ్మ, శైలజ, శ్రీధర్, రవి తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి మృతి

చిట్యాల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న ఓ యువకుడు శ్రీనివాసరావు గురువారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని పెట్రోల్ పంపులలో పనిచేస్తున్న చెవుల శ్రీనివాస్ రావు, ( 24) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా మాచవరం గ్రామం, చెందిన యువకుడు గత రెండు సంవత్సరాలుగా చిట్యాల పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. కాగా తన పని నిమిత్తం చిట్యాల సెంటర్ కు మోటార్ సైకిల్ ఫై వెళ్లి, తిరిగి బంకు వైపు వస్తుండగా మార్గమధ్యన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద, తాను నడిపే మోటార్ సైకిల్ అదుపుతప్పి క్రిందపడగా తలకు తీవ్ర గాయాలై మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి చిన్నమ్మ చెవుల ఝాన్సీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ధర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని మృతుడి స్వగ్రామానికి తరలించారు.

## ఘనంగా మల్లు అనంతరాములు వర్ధంతి

### నివాళులు అర్పించిన గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,భట్టివిక్రమార్క సతీమణ మల్లు నందిని

వైరా,ఫిబ్రవరి07,ప్రభాతవార్త:



వైరా నియోజకవర్గం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క సోదరుడు మల్లు అనంతరాములు వర్ధంతి సందర్భంగా సమాధి వద్ద డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పుష్పగుచనచం ఉంచి నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టిపిసిసి సభ్యులు, జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభనరదం, టిపిసిసి సభ్యులు వద్దే నారాయణరావు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, వైరా మండల నాయకులు శీలం నర్సిరెడినడ, యూత్ కాంగ్రెస్ నాయకులు పమ్మి అశోక్, ఏపూరి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఈనెల 9న ఖమ్మంలో జరగనున్న గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎల్. శ్రీనివాస్ కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 9న ఖమ్మంలో కృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలకు హాజరయ్యే గ్రామీణ వైద్యులు తప్పనిసరిగా తెల్ల షర్టు వేసుకొని రావాలని సూచించారు. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు రానున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మహాసభల అనంతరం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

## ప్రారంభమైన మహా కుంభాభిషేక కార్యక్రమాలు

కాళేశ్వరం , ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



కుంభాభిషేకం సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమా లో ఉదయం 6 గంటలకు మేళతాళముల వేదమంత్రాలతో వేద పండితులు త్రివేణి సంగమం వద్దకు వెళ్లి 5 కలశములతో పవిత్ర గోదావరి జలములు తీసుకోని వచ్చి పూజలు నిర్వహించారు. మరియు ఉదయం 730 నిమిషాలకు గోపూజ గణపతి పూజలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించడం జరిగినది. తిరిగి మధ్యాహ్నం 12:30 గంటలకు మహా నివేదన అనంతరం ఉచిత ప్రసాదం వితరణ. ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సాయంత్రం 3 30 గంటల నుండి ప్రత్యేక పూజలు హోమములు జరుపబడినవి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ , మరియు వేద పండితులు అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పులిగుండాల ప్రాంతంలో చిరుతపులి సంచారం

*పెనుబల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*



మండల పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామ శివారు పరిధిలో చిరుతపల్లి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. గ్రామ శివారులోని మామిడి తోటలో చిరుతపులి అడుగుజాడలు ఉన్నట్లు తోట కాపాలదారు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం తెలిపినట్లు తెలిసింది. దాంతో అటవీ అధికారులు, సిబ్బంది గ్రామాలలో టంకా వేయించారు. పులిగుండాల అటవీ ప్రాంతం పెనుబల్లి, కల్లూరు, జూలూరుపాడు, భద్రాది జిల్లా చంద్రుగొండ మండలాల్లో విస్తరించి ఉంది. శుక్రవారం తహశీల్దార్ ప్రతాప్, తల్లాడ రేంజ్ అధికారిని ఉమ, పెనుబల్లి ఎంపిడిఓ అన్నపూర్ణ, బీట్ ఆఫీసర్ భరత్ బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. చిరుత అడుగులను గుర్తించి నిర్ధారించారు. పులిగుండాల ప్రాజెక్ట్ ప్రాంతానికి గుంపులుగా రావాలని, కూలి పనులకు వచ్చే కూలీలు, రైతులు విడివిడిగా రావొద్దని ప్రజలకు తెలిపారు. రాత్రి సమయంలో అసలు బయటకు ఒంటరిగా రావొద్దని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు రేపు ఆదివారం మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. చిరుతపులి సంచరిస్తున్నట్లు జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా శ్రీ రామాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

*సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణ పరిధిలోని అయ్యగారు పేటలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి దేవాలయం, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. రామాలయ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గత మూడు రోజుల నుంచి ఆలయ కమిటీ బాధ్యులు చల్లగుండ్ల కృష్ణయ్య బొంతు కృష్ణారావు నాగళ్ళ ప్రసాదు తదితరుల ఆధ్వర్యంలో నూతన ఆలయం ఆవరణలో హోమాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఆలయాన్ని కోటప్పకొండ నుండి తెచ్చిన రాయితో నిర్మించి చిలకలూరిపేట నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో శిల్పాలను రూపొందించి నిర్మించిన ఈ దేవాలయంలో మండప స్తంభాలు ధ్వజస్తంభాన్ని కూడా రాయితోటే నిర్మాణం చేయడం ఓ ప్రత్యేకత, అలాగే తమిళనాడులోని మహాబలిపురం నుండి మూల విగ్రహాలను, కుంభకోణం నుండి ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చి ఈ ఆలయంలో ఏర్పాటు చేయటం విశిష్టత. గతంలో పూర్వీకులు ఈ దేవాలయాన్ని రాయితో నిర్మించాలని వారి కోరిక నేటితో వారి కోరిక తీరినట్లు అయిందని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవము శుక్రవారం ఉదయం 11:44 గంటల సమయంలో చిన్న జీయర్ స్వామి శిష్యులతో ప్రత్యేక పూజలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర : అయ్యగారు పేటలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాజీ తాజా మున్సిపల్ చైర్మన్ కుసం పూడి మహేష్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు లు హాజరై స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. దొడ్డ శంకర్రావు మల్లూరు అంకంరాజు నరుకుల శ్రీనివాసరావు వల్లభనేని పవన్ దేవరపల్లి ప్రవీణు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటంతో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అన్నప్రసాదాలు స్వీకరించారు.



# ఎంపిటిసి, జట్పిటిసి ఎన్నికలకు సర్వం సిద్ధం

*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపిటిసి, జట్పిటిసి ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తల్లాడ ఎంపిడిఓ చంద్రమౌళి వెల్లడించారు. శుక్రవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని క్రీస్తుజ్యోతి కళాశాలలో స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లాడ, ఏన్కూరు, కల్లూరు మండలాల కౌంటింగ్ ప్రక్రియ కూడా ఈ కళాశాలలోనే ఉంటాయని వివరించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మండలంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు, ఓటింగ్‌కు కావాల్సిన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధికారులు స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ వాణిశ్రీ, మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఋణమాఫీ చేయాలని ధర్నా

*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కురవన్నల్లి ఐఓబి బ్యాంక్ పరిధిలో ఉన్న గ్రామాల రైతులు ప్రభుత్వం ప్రకటించిన ఋణమాఫీ ఇంత వరకు తమకు రాలేదని శుక్రవారం కుర్నవల్లి ఐఓబి బ్యాంక్ ముందు తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసి కొద్ది మంది రైతులకు మాత్రమే ఋణమాఫీ చేసి అందరికి చేసినట్లు ప్రకటిస్తుందని, ఇప్పటికైనా అందరికీ ఋణమాఫీ అందేలా కృషిచేయాలని లేనిపక్షంలో రైతులను సమీకరించి రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆదూరీ జీవరత్నం, కొమ్మినేని ఆదినారాయణ, వర కిషోర్‌రెడ్డి, నరసింహారావు, కట్టా దుర్గారావు, ఐలూరు రామకృష్ణారెడ్డి, చలపతిరెడ్డి రామిరెడ్డి, వెంకట శశిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఐలూరి రామిరెడ్డి, శీలం కృష్ణారెడ్డి, ఎక్కిరాల పుల్లయ్య, ఐలూరి కోటిరెడ్డి, బొగ్గుల లింగారెడ్డి, పోపూరి రేణుక, ఆదూరి యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

# దుప్పులు సంరక్షణకు సింగరేణి చే పార్కు చుట్టూ ఫెన్సింగ్ ఎక్సరే మిషన్ ప్రారంభించిన, జి ఎం

*సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాత వార్త*

సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో ఉన్న అటవీ శాఖ అర్బన్ పార్క్ లో ఉన్న దుప్పులుగత కొన్ని రోజుల నుంచి కుక్కల బారిన బడి మృత్యువాత పడటంతో వాటిని రక్షించే చర్యల్లో భాగంగా సింగరేణి సంస్థ దుప్పులు బయటికి వెళ్లకుండా ఉండటానికి ఫెన్సింగ్ నిర్మించడానికి రూ కోటి రూపాయలు మంజూరు చేసింది. అర్బన్ పార్కు మూడు వైపులా ఫెన్సింగ్ ఉన్నప్పటికీ జే వి ఆర్ ఓ సి వైపు మాత్రమే ఒక సైడు లేకపోవడంతో ప్రతిరోజు ఓసి లో జరిగే బాంబు బ్లాస్టింగ్ శబ్దాలకు అర్బన్ పార్కులో జీవించే దుప్పులు ఖాళీగా ఉన్న ఓసి వైపు నుంచి పరుగులు తీయడంతో అవి వీధి కుక్కల బారినబడి గతంలో ఈ దుప్పులు చాలా మృత్యువాత గురవుతూ వస్తున్నాయి. . అనంతరం జరిగిన కార్యక్రమంలో జిఎం సాలెంరాజు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం లో జేవిఆర్ఓసీలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలనురక్షణతో సాధించాలని ఆయన సూచించారు. అలాగే సత్తుపల్లిలో పనిచేస్తున్నటువంటి సింగరేణి ఉద్యోగులు ఆర్థోపెడిక్ ( ఎముకలు) సమస్యలతో ఉన్న కారణంగా సత్తుపల్లి నుండి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కి వెళ్ళుటకు చాలా ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్య పరిష్కరించడానికి గాను ఈ డిస్పెన్సరీలో అధునాతనమైనటువంటి నూతన డిజిటల్ ఎక్స్ రేమిషను ప్రారంభించడం జరిగిందని సాలెం రాజు చెప్పారు. సింగరేణి ఉద్యోగస్తుల సంక్షేమ కార్యక్రమాల విషయంలో సంస్థ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందనే ఈ సందర్భంగా జిఎం సాలెం రాజు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఫారెస్ట్ రేంజ్ అధికారి స్నేహలత ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ జేవిఆర్, కిష్టారం, ఓసీ ప్రాజెక్ట్ అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఎంవి నరసింహారావు ఏజీఎం ( సివిల్ ) సిహెచ్ రామకృష్ణ జేవిఆర్ఓసి ఫిట్ సెక్రటరీలు నరసింహారావు రామారావు ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాస్ వెల్ఫేర్ అధికారి దేవదాస్ ఎస్సీ సివిల్ రవికుమార్, నవీను రవీందర్ సింగరేణి ఉద్యోగులు యూనియన్ ప్రతినిధులు ఫారెస్ట్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.




# కలకొడిమ ఆంజనేయస్వామి గుడి అభివృద్ధికి అండగా ఉంటా

*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*



కలకొడిమ ఆంజనేయస్వామి గుడి అభివృద్ధికి అండగా ఉంటానని బిజేపి మ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ఎండోమెంట్ అధికారి సుదర్శన్ ప్రసాద్ తివారి అన్నారు. శుక్రవారం దేవాలయాల సందర్శనలో భాగంగా కలకొడిమ వచ్చిన ఆయన్ను సంగీతం శ్రీనివాసరావు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తివారి మాట్లాడుతూ ఆలయ నిర్మాణ అభివృద్ధికి ఎండోమెంట్ సంస్థ నుంచి నిధులు మంజూరు అయ్యేలా కృషిచేస్తాని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా నాగులు, సంగీతం సాయిచందు, రాయల రమేష్, పులి వెంకటేశ్వర్లు, చౌడ నాగేశ్వరరావు, జి. గురునాథం, కటికి నరసింహ, వడ్డే వెంకటేశ్వరరావు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

తల్లాడ సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 12.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తల్లాడ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున సబ్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# డిసిసిబి బ్యాంక్‌ను సందర్శించిన చైర్మన్ దొండపాటి

*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*



తల్లాడ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌ను డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా బ్యాంక్‌లో రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, మేనేజర్ రమ్యశ్రీను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ఋణాలు అందేలా కృషిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ రమ్యశ్రీ, బ్యాంక్ సిబ్బంది మురళీమోహన్‌రావు ఉన్నారు.

# నూతన జంటను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

*సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణం కిరాణా మర్చంట్ కళ్యాణ మండపం యందు శుక్రవారంజరిగిన పట్టణానికి చెందిన వెదుళ్ల వీరబాబు నాగమణి గార్ల కుమారుడు వివేకానంద పట్టణానికి చెందిన బజ్జూరి వెంకటేశ్వరరావు సుజాత లక్ష్మి గార్ల కుమార్తె అపూర్వ నిశ్చయతాంబూల వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర వెంకట వీరయ్య. వీరితోపాటు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ కు సంపూడి మహేష్, కొత్తూరు ఉమా మహేష్ రావు , అంకం రాజు, నరకుళ్ళ శ్రీనివాసరావు, మరికంటి శ్రీనివాసరావు,చిల్లిపల్లి మాధవరావు, మరికంటి కృష్ణ, పాలకొల్లు మాధవరావు తదితరులున్నారు.

## ఊట్కూరు, గాదెపాడు బస్సు సర్వీసులను కొనసాగించాలి...

### పల్లె వెలుగు బస్సు సర్వీసులను కొనసాగించండి

### మాస్ లైన్ నేత ఎన్వీ రాకేష్ డిమాండ్

కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



ఖమ్మం నుండి వయా కామేపల్లి, ఊట్కూరు మీదుగా గాదెపాడు వెళ్ళే ఆర్టీసీ బస్సును నిలిపివేశారు. నిలిపివేసిన బస్సు సర్వీసును ప్రయాణీకులకు అనుకూలంగా వెంటనే కొనసాగించాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్వీ రాకేష్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఖమ్మం నుండి ముచ్చర్ల, కామేపల్లి, జాస్తిపల్లి, ఊట్కూరు మీదుగా గాదెపాడు, ఇల్లందుకు వెళ్లే బస్సు సర్వీసు యధావిధిగా కొనసాగించాలని ఖమ్మం బస్సు డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్ సర్వీసులను కొనసాగించాలని రాకేష్ కోరారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ... గత 40రోజులుగా ఖమ్మం నుంచి కామేపల్లి, ఊట్కూరు మీదుగా గాదెపాడు వెళ్లే ఆర్టీసీ బస్ సర్వీసు గ్రామాలకు రాకపోవడంతో దాని వలన స్కూల్, కాలేజీ విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఖమ్మం వివిధ పనులకు వెళ్ళే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కామేపల్లి మండలానికి రావాలంటే ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఉన్న కామేపల్లి మండలానికి ఇల్లందులో కొత్త డిపో ఏర్పడ్డా గాని కామేపల్లి మండలంలో ఉన్న గ్రామాలకు ఒక్క పల్లె వెలుగు బస్సు కూడా రాకపోవడం దుర్మార్గమని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించి మహిళలకు ఉచితంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. గానీ దానిని అమలు చేయలేదన్నారు. ఇల్లందు, ఖమ్మం ఆర్టీసీ అధికారులు సకాలంలో స్పందించి ఊట్కూరు, గాదెపాడు సర్వీస్‌లను కొనసాగించాలని, ఖమ్మం నుండి పండితాపురం సంత దగ్గర నుండి ఒడ్డుగూడెం, సాతానిగూడెం, ముచ్చర్ల, జాస్తిపల్లి, కామేపల్లి, ఊట్కూరు, ఎర్రబోడు, మాణిక్యారం, గాదెపాడు, ఇల్లందుకు మద్దులపల్లి, రేపల్లెవాడ, బాసిత్‌నగర్, ముచ్చర్ల వరకు ప్రయాణీకులకు అనుకూలంగా కొత్త బస్ సర్వీస్‌లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనకాడబోమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## తాగునీటి ఎద్దడి నివారణ కోసం ప్రత్యేక కార్యాచరణ

### -మిషన్ భగీరథ డీఈఈ ఓంప్రకాష్ వెల్లడి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

రాబోయే వేసవి కాలంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు గాను రక్షిత మంచినీటి విభాగ ం ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నట్లు మిషన్ భగీరథ డిఈఈ ఓంప్రకాష్ వెల్లడించారు. శుక్రవారం మండలంలోని నాచేపల్లి గ్రామంలో తో పాటు వివిధ గ్రామాలలో తాగునీటి సరఫరాను ఆయన పరిశీలించారు. గ్రామాలలో చేతి పంపులు ఎన్ని ఉన్నాయి, ఎన్ని పని చేస్తున్నాయి, త్రీఫేజ్ మోటార్‌లు నడుస్తున్నాయా లేదా అనే వివరాలను ఆయన పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బోరు బావుల నుంచి సమృద్ధిగా నీరు వస్తుందా లేదా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు వేరని చోట అవసరమైన ప్రత్యామ్నాయాల గురించి ఆయన ఆరా తీసారు. నీటి లభ్యత, పైపులైన్ లీకేజీ మరమ్మత్తులు తదితర వివరాలను గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈఈ ఓంప్రకాష్ మాట్లాడుతూ వేసవికాలంలో తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ లక్ష్మీభవాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయల

నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



బుద్దారం గ్రామంకు చెందిన నూతన వధూవరులు పర్వత గోపి, లావణ్యను శుక్రవారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలను బహుకరించారు. అలాగే, ఇటీవల సతీవియోగంకు గురైన భైరవునిపల్లి గ్రామంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు గోళ్ళ శ్రీనివాసరావును వారు పరామర్శించారు. మృతురాలు గోళ్ళ స్వర్ణలత చిత్రపటంకు వారు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతేకాక, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆచార్లగూడెం గ్రామ కాం గ్రెస్ నాయకుడు చిట్టా సైదారెడ్డిని వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, ఓబిసిసెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, మండల కాంగ్రెస్ నాయకులు ఆరెకట్ల గురవయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు పర్వత కనకయ్య, వీరబాబు, విజయ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీకి ఎన్నిక

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

ఈనెల 4,5న భద్రాచలం పట్టణంలో జరిగిన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఐదుగురు నాయకులు రాష్ట్ర కమిటీలోకి ఎన్నిక కావడం జరిగింది. ఇందులో బి.నరసింహారావు (కె.యు.రీసెర్చ్‌స్కాలర్) రాష్ట్రఉపాధ్యక్షులుగా, అలువాల నరేష్ (ఎమ్మెస్సీ సైకాలజీ, కె.యు)వరంగల్, కావ్య(కె.యు.) బొట్లరాకేష్ (జే.ఎన్.టి.యు.హెచ్) మహబూబాబాద్, పి.అనూష (కె.యు)లు రాష్ట్రకమిటీ సభ్యులుగాఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా దేశంలోని విద్యార్థులందరికీ ఉచిత నాణ్యమైన సమానవిద్య సాధనకోసం, విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారంకోసం, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల రద్దు కోసం, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణే ధ్యేయంగా, కుల,మత, ఆర్థిక అసమానతలులేని సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. దేశానికి ప్రమాదకరంగా మారిన కుల, మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా విద్యార్థి లోకాన్ని చైతన్యవంతం చేస్తామని, విద్యార్థుల్లో ప్రగతిశీల భావజాలాన్ని, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ పొందిన ప్రతీవిద్యార్ధికి హాస్టల్‌వసతి, ప్రతీఒక్క రీసెర్చ్ స్కాలర్‌కు ఫెలోషిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల మనుగడను, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్న మోదీప్రభుత్వ విధానాలపై పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30నిధులను, మోడీప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 10నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీలోకి ఎన్నిక అయ్యేందుకు సహకరించిన పి.డి.ఎస్.యు. జాతీయనాయకులు పెద్దింటి రామకృష్ణ, నామాలఆజాద్‌లతో పాటు ప్రస్తుతం నూతన రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ప్రధానకార్యదర్శి ఎస్.అనిల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

నర్సింహులపేట,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



విద్యార్థుల కు నాణ్యతతో కూడిన భోజ నాన్ని అందించాలని స్థానిక తమశీల్దార్ నాగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ,బిసి గురుకుల సంక్షే మహస్టల్ల ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... విద్యార్థులకు తప్పనిసరిగ్గా ప్రభుత్వ మెను ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని, ఏమాత్రం తేడా వచ్చినా చర్యలుంటాయని హెచ్చరించారు. అర్ఐ అఖిల్, వార్డెన్ నర్సయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నేడు కొత్తలింగాల విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు

### విద్యుత్ సరఫరా నిలుపుదల

### ఏఈ ఎన్.శ్రీనివాసులు

కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్తలింగాల విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం ఉదయం 9గంటల నుండి 10:30గంటల వరకు మరమ్మత్తులు నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. అట్టి పనుల వలన కొత్తలింగాల సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పండితాపురం ఫీడర్, కొత్తలింగాల ఫీడర్, గోవింద్రాల ఫీడర్, పాతలింగాల ఫీడర్‌లలో ఉన్న గ్రామాలు పండితాపురం, అబ్బాసీపురం, కొత్తలింగాల, పాతలింగాల, గోవింద్రాల, గోవింద్రాల బంజర గ్రామాలలో ఇంటి,వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన జాటోత్ జాయ్ లూసీ

కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన తాళ్ళపల్లి ఉపేందర్, నాగమణి దంపతుల కనిష్ట పుత్రిక శిరోమణికి మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం నాగోల్ గ్రామానికి చెందిన కావరవేణి మల్లేష్, శైలజా దంపతుల ఏకైక పుత్రుడు రోహిత్‌తో శుక్రవారం ముచ్చర్లలోని వెంకటలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు కామేపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు తీర్ధాల చిదంబరరావు, ముచ్చర్ల మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల సీనియర్ మహిళా నాయకురాలు జాటోత్ జాయ్ లూసీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటంకు పాలాభిషేకం

నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



రాష్ట్రంలో కుల గణన, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల శుక్రవారం నేలకొండపల్లిలో మండల యువజన కాంగ్రెస్ హర్షం ప్రకటిస్తూ స్వీట్లు పంపిణీ చేసింది. అలాగే, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు, టిపిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్, ప్రధాన కార్యదర్శి వీరబాబు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు సోమనబోయిన సాయినవీన్, గుండు మహేష్, గంధం నాగరాజు, కడియాల నరేష్, రాయపూడి రోహిత్, కందిమళ్ళ శివ పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రికి వచ్చే గర్భిణీ పట్ల ప్రత్యేక చొరవ చూపాలి

**-సాధ్యమైనంత వరకు సాధారణ డెలివరీ అయ్యేలా చూడాలి**

**-రోగులతో వైద్యసిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి**

**-నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :





మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి ఏరియా ఆసుపత్రిలో ఎక్కువ శాతం నిరుపేదలైన ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, అందులో ముఖ్యంగా అమాయకులైన ఆదివాసి గిరిజన మహిళలకు సిజేరియన్ ఆపరేషన్ లతో డెలివరీ కాకుండా నార్మల్ డెలివరీ అయ్యేలా సంబంధిత డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం నాడు భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని దయాలసిస్ సెంటర్, ఓపి, మెటర్నిటీ వార్డు, ఆరోగ్యశ్రీ వార్డు, వైద్య చికిత్స కోసం వచ్చిన ప్రజలతో అందుమన్న వైద్య సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల టెస్టులు ఉచితంగా చేయాలని, సిబ్బంది రోగుల వద్ద నుండి డబ్బులు ఆశించకూడదని, టెస్టుల కోసం ఎవరిని బయటకు పంపించకూడదని, డాక్టర్లు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని, గర్భిణీ స్త్రీలు ఏ సమయంలోనైనా కాన్పు కోసం ఆసుపత్రికి వచ్చినప్పుడు తప్పనిసరిగా ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, లింగ నిర్ధారణ పరీక్షలు పొరపాటున చేయకూడదని, సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకే ప్రాముఖ్యత ఇచ్చి నార్మల్ డెలివరీల సంఖ్య పెరగాలని, గర్భిణీ స్త్రీల విషయంలో వార్డు సిబ్బంది డాక్టర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించే వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రతిరోజు ఓపి సంబంధించిన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని అలాగే ప్రతి స్టిల్ బర్త్ కేసులను రిజిస్టర్ చేయాలని, ప్రతి కాన్పులను ఆన్లైన్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు ఏమైనా సమస్య ఉండి అబార్షన్ చేయవలసిన పరిస్థితి వస్తే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో అన్ని జబ్బులకు సంబంధించిన సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొనుగోలు కొరకు పేషెంట్లను ఎవరిని బయట మెడికల్ షాపులకు పంపకూడదని అన్నారు. వార్డులు మరియు ఆసుపత్రి ఆవరణలో పరిసరాలు శుభ్రంగా ఉండాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమయానుకూలంగా వైద్య పరీక్షలు నిర్వహించి తగినన్ని మందులు ఇవ్వాలని, రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా



ప్రవర్తించాలని అన్నారు. భద్రాచలంలో వివిధ టెస్టుల కోసం నిర్వహిస్తున్న ల్యాబ్ లలో ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేయకుండా ఒకే తరహాలో రేట్లు ఉండేలా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో చైతన్య, ఆస్పత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఆర్ ఎం ఓ సంతోష్ కుమార్, ఆయుష్ డాక్టర్ వెంకటేశ్వరరావు మరియు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇచ్చుడో... మేం సచ్చుడో...

**- హెడ్డాఫీస్ ఎదుట డిపెండెంట్ల ధర్నా**

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో తమ తండ్రులు పనులు చేసి వారికి అనారోగ్య సమస్యలు రావడంతో తమకు ఉద్యోగం ఇప్పించాలని కోరడంతో.. అన్ని అర్హతలు ఉన్నా కానీ అధికారులు ఏదో ఒక వంక చూపుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని... ఇకనైనా మాకు ఉద్యోగాలు ఇచ్చుడో... మేం సచ్చుడో అంటూ నినదిస్తూ డిపెండెంట్లు హెడ్డాఫీస్ ఎదుట దర్నాకు దిగారు. బెల్లంపల్లి ఏరియా గోలేటి నుంచి డిపెండెంట్లు పాదయాత్ర నిర్వహిస్తూ శుక్రవారం హెడ్డాఫీస్కు చేరుకున్నారు. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల పేరుతో డిపెండెంట్లకు అందిస్తున్న ఉద్యోగాల్లో డిపెండెంట్లకు వారి తండ్రులకు మధ్య ఇంటి పేరు మార్పు, తండ్రి పేరు మార్పు, కులంలో మార్పు తదితర సమస్యలపై



విజిలెన్స్ కేసులను ఎదుర్కొంటున్నామని, ఇకనైనా తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్మిక సంఘాలు, అధికారులు చెప్పినా కానీ వారు వినిపించుకోకుండా హెడ్డాఫీస్ ఎదుట పడుకొని తమ నిరసన తెలిపారు. కారుణ్య నియామకాల ద్వారా తమతండ్రుల ఉద్యోగాలు తమకు వస్తాయని అనుకున్న తమకు చుక్కెదురైందని, ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు తమ గ్రామాల్లో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని, లేదంటే తమకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేసుకోవాలని వారు కన్నీటి పర్యంతమయ్యారు. సుమారు 2నుంచి 3 వేల మంది వరకు ఉన్నామని, అందరికీ వన్టైం సెటిల్మెంట్ కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరారు. అనంతరం టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, ఇఫ్టూ, సీఐటీయూ నాయకులతో పాటూ వన్టౌన్ సీఐ కూడా అక్కడికి వచ్చి వారిని సముదాయించడంతో వారు ధర్నా విరమించి అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నుంచి కాపు కృష్ణ, వీరభద్రం, ఏఐటీయూసీ నుంచి వంగా వెంకట్, వీరస్వామి, ఐఎన్టీయూసీ నుంచి పీతాంబరం, త్యాగరాజు, ఇఫ్టూ నుంచి గౌని నాగేశ్వరరావు, డిపెండెంట్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# వైద్యశాఖ జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం పీసీపీఎన్డీటీ జిల్లా అడ్వైసరి కమిటీ సమావేశము జరిగింది. ప్రతి స్కాన్ సెంటరులో ప్రతి నెల 10 ఫార్మ్ ఎఫ్ని ఆడిట్ నిర్వహించాలని, అదే విధంగా క్షేత్రస్థాయిలో హెల్త్ ఎద్యుకేటర్ల ద్వారా ఆడిట్ నిర్వహించాలని డీఎంహెచ్వో కోరారు. జిల్లా స్థాయిలోఒక వర్క్ షాప్ నిర్వహించాలని, వాల్ పెయింట్లు చేయించాలని పేర్కొన్నారు. ఆశాలు అందరికి



పీసీపీఎన్డీటీ యాక్టు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కమిటీసమావేశములో సెక్స్ రేషియో, అబార్షన్ రేటుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ భాస్కర్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దిన్, డీపీఆర్వో అస్గర్ హుస్సేన్, డాక్టర్ అనుష లక్ష్మీ, డాక్టర్ కోర శ్రీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరిడెంట్లు రంగ ప్రసాద్, ధారా ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుందాం

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



ఈనెల 15న సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గోర్ బంజారా బిడ్డలు ఘనంగా జరుపుకుందామని అలాగే ప్రతి ఇంటి పై సేవాలాల్ మహారాజ్ జెండాను ఉంచుదామని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో తెలంగాణా గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ (టీజీబీఇఫ్) రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ , రాష్ట్ర కోశాధికారి ధరావత్ రాములు నాయక్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా లచ్చు నాయక్ లు పిలుపు ఇచ్చారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోర్ బంజారాల గౌతమ బుద్ధుడు 23 సూక్తులు ప్రభోదించారని , ఇంతటి ఆధ్యాత్మిక గురువు , గొప్ప సంఘ సంస్కర్త యొక్క ఆశయులను , బోధనలను ముందుకు తీసుకెళ్లి ఈనాటి గోర్ బంజారా పిల్లలకు తెలియజేయాలని సూచించారు . సర్వప్రాణి జాతుల రక్షకుడు గోర్ బంజారాల ఆత్మ బంధువు , బంజారాలు విద్యా , వైద్య రంగంలో, ఆర్థికంగా తండా రాజ్యం , కట్టుబాట్లు గురించి బంజారా జాతి ప్రజలను మేలుకొలుపుతూ భారతదేశం అంతటా పర్యటన చేసి తన బోధనలు ప్రభోధించారు అని పేర్కొన్నారు . వారి ఆశయాలను మనం ప్రతి తండాకు వెళ్లి మన గోర్ బంజారా జాతి ప్రజలను చైత్యన వంతులను చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు . అప్పుడే మనము సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క నిజమైన వారసులం అవుతామని అన్నారు . సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి15 సాధారణ సెలవు దినంగా (జనరల్ హాలిడే) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించాలని , లక్కీషా బంజారా యొక్క ప్రతిమను పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ప్రతిష్టించాలని , బంజారా బిడ్డలు మాట్లాడే గోర్ బోలి భాషను భారత రాజ్యాంగ 8వ షెడుల్ చేర్చాలని , రాష్ట్ర జాతీయ స్థాయిలో బంజారాలకు ప్రతేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ (టీజీబీఇఫ్) రాష్ట్ర , కార్యదర్శి భూక్య మంగ్యా నాయక్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మూడ్ బాలసింగ్ , జిల్లా కార్యదర్శులు లునావత్ కృష్ణ నాయక్ , జర్పుల భద్రునాయక్ , బానోతు కిషన్ , తేజావత్ మల్లా నాయక్ , భూక్యా దేవా , భూక్యా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు .

# సఫాయిబస్తీ పీహెచ్సీని సందర్శించిన డీఎంహెచ్వో

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



డీఎంహెచ్వో డాక్టర్ భాస్కర్నాయక్ పట్టణంలోని సఫాయిబస్తీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ ఈ నెల 10న ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని కోరారు., ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో వంద శాతం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అనంతరం యూపీహెచ్సీ ల్యాబ్ను తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. ఓపీ శాఖను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.